www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169

Published from: Rangareddy, Hyderabad, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

రంగారెడ్డి | సంపుటి 01 | సంచిక: 54 | మంగళవారం | 28 జులై, 2026



## పెద్ది ఆరోగ్యంపై

# కేసీఆర్ ఆరా

- యశోద ఆస్పత్రికి బీఆర్ఎస్ అధ్యక్షుడు
- వెంట వచ్చిన కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు
- ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించిన మాజీ సీఎం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.. కుటుంబ సభ్యులకు భరోసా

**ప్రజానావ, హైదరాబాద్:**

తీవ్ర గుండెపోటుతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరా తీశారు. సోమవారం ఎర్రవెల్లిలోని తన నివాసం నుంచి యశోద ఆస్పత్రికి చేరుకున్న కేసీఆర్, వైద్యులతో సమావేశమై సుదర్శన్ రెడ్డికి అందుతు న్న చికిత్స, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబానికి భరోసా కల్పిం చారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు ఉన్నారు. కాగా, ఆదివారం ఉదయం హనుమకొండలోని తన నివాసంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర గుండెపోటు రావడంతో తొలుత సమీపంలోని రోహిణి ఆస్పత్రికి తరలించారు. అక్కడ అత్యవసర చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.

## హైడ్రా కమిషనర్‌ను

# తొలగించండి

- పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు
- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్

**ప్రజానావ, హైదరాబాద్:** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పదేపదే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్న అధికారిని అదే పదవిలో కొనసాగించడం సమంజసం కాదని వ్యాఖ్యానించిన హైకోర్టు, ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించి అర్హత కలిగిన మరో అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూముల వ్యవహారానికి తరువాయి 2లో..



## కేసీఆర్ విధానాలతోనే

# సింగరేణికి నష్టం

### తెలంగాణ జెన్‌కో వేలం నుంచి ప్రభుత్వం తప్పుకోవాలి

- జెన్‌కోను తప్పించి ఆ బ్లాక్ సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకోవాలని
- దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తా
- మూడు కొత్త బ్లాకులు వస్తే 6,500 ఉద్యోగాలు
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

2



## మళ్లీ వర్ష సూచన

- అల్పపీడన ప్రభావంతో మరో నాలుగైదు రోజులు వానలు
- పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- భారతీయ వాతావరణ శాఖ
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**ప్రజానావ, హైదరాబాద్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో వచ్చే నాలుగు నుంచి ఐదు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, తరువాయి 2లో..

# ఏ విద్యార్థి ఆకలితో ఉండొద్దు

## పిల్లల శారీరక, మానసిక వికాసం కోసమే అల్పాహారం

- మిడిమిడి జ్ఞానంతో సంక్షేమ పథకాలపై విమర్శలు చేయొద్దు
- ఉచిత పథకాలు ప్రజలపై ప్రభుత్వ పెట్టుబడే
- ఉచిత పథకాలు ప్రజలపై ప్రభుత్వ పెట్టుబడే: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- మధిరలో విద్యార్థుల ఉచిత అల్పాహార కేంద్రం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకు వేడి అల్పాహారం అందించడమే లక్ష్యం



**ప్రజానావ, ఖమ్మం:** రాష్ట్రంలో ఏ విద్యార్థి ఆకలితో పాఠశాలకు వెళ్లకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పిల్లల శారీరక, మానసిక వికా సాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పోషకాహార అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మధిరలో సోమవారం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఉచిత పథకాలు ప్రజ లపై ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడేనని, వాటిని వ్యయంగా చూడ డం సరికాదని భట్టి స్పష్టం చేశారు. పరిశ్రమలు, ప్రాజెక్టులపై పెట్టుబడులు పెట్టినట్లే పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు సహా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం పెట్టుబడి పెడుతోందని చెప్పారు. మిడిమిడి జ్ఞానంతో సంక్షేమ పథకాలపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడి అల్పాహారం అందించడం దేశం లోనే చారిత్రాత్మక కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ భాగస్వామ్యంతో అత్యాధునిక సెంట్ర లైజ్డ్ కిచెన్ల ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నామని, వచ్చే మూ డు నెలల్లో శాశ్వత కిచెన్ల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. విద్యార్థులకు తరువాయి 2లో..





## ఆగస్టులో అసెంబ్లీ?

- 17 లేదా 24 నుంచి వారం పాటు వర్షాకాలం సమావేశాలు
- 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీగా పోటీకి తీర్మానం చేసే యోచన
- కొత్త అసెంబ్లీ భవన సముదాయాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

2

## పార్లమెంటులో కొనసాగిన

# ప్రతిష్టంభన

- మోదీ, అమిత్ షాల క్షమాపణలకు విపక్షాల పట్టు
- గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీక్ సవరణ బిల్లు
- బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్
- బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అవకాశం కల్పించిన స్పీకర్
- విపక్ష సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా

2



## విక్రమ్-1లో అంతరిక్షానికి వజ్ర కమలం

- స్కైరూట్ రాకెట్‌లో మెరిసిన కాస్మోస్ బ్లూమ్ ఆభరణం
- సూరత్‌లో తయారైన ల్యాబ్‌గ్రోన్ వజ్రాలు
- బెంగళూరు సంస్థ వినూత్న రూపకల్పన

6



# ఆగస్టులో అసెంబ్లీ?

- 17 లేదా 24 నుంచి వారం పాటు వర్షాకాలం సమావేశాలు
- 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీగా పోటీకి తీర్మానం చేసే యోచన
- కొత్త అసెంబ్లీ భవన సముదాయాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలను ఆగస్టులో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇప్పటివరకు సభ సమావేశాలు జరగకపోవడంతో, రాజ్యాంగ నిబంధనల ప్రకారం సెప్టెంబర్ లోపు సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 17 నుంచి లేదా 24 నుంచి వారం రోజులపాటు సమావేశాలు నిర్వహించే అవకాశముందని సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల జాతీయ మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆగస్టులో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ తీర్మానం ఆమోదించే అవకాశం ఉందన్నారు. దీనితో పాటు పలు కీలక బిల్లులు, తీర్మానాలను కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, శాసనసభ, శాసనమండలి భవన సముదాయాల ఆధునీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. సెంట్రల్ హాల్, మంత్రుల చాంబర్ల పునర్నిర్మాణ పనులను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించగా, పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆగస్టులోనే ఆధునీకరించిన భవన సముదాయాన్ని సీఎం ప్రారంభించే అవకాశముంది.

# పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ ఉభయ సభల్లో సోమవారం కూడా ప్రతిష్టంభన కొనసాగింది. విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ, నిరసనల సందర్భంగా జరిగిన లాఠీచార్జిపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ విపక్ష సభ్యులు లోక్‌సభ, రాజ్యసభల్లో ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడగా, స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదా వేశారు. గందరగోళం మధ్యే కేంద్ర ప్రభుత్వం యాంటీ పేపర్ లీక్ (సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బిల్లును సభ ముందుంచారు. బిల్లు ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని దీనిపై సభ్యులు సూచనలు, అభిప్రాయా లు తెలియజేయాలని స్పీకర్ ఆహ్వానించినప్పటికీ, విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించడంతో చర్చ ప్రారంభం కాలేదు.

## లీకేజీల చట్టాన్ని కఠినతరం చేయాలి

నీట్–యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీల నేపథ్యంలో ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ ఈ సవరణ బిల్లును ప్రభుత్వం తీసుకొచ్చింది. బిల్లులో పేపర్ లీక్ నిందితులకు గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే ప్రతిపాదనలు ఉన్నాయి. అలాగే ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, దర్యాప్తును రెండు నెలల్లో పూర్తి చేయడం, కేసుల విచారణను 90 రోజుల్లో ముగించేలా నిబంధనలు ప్రతిపాదించారు. పేపర్ లీక్ కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)ను ఏర్పాటు చేయాలని కూడా బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటి గంటలోపు సమర్పించాలని స్పీకర్ సభ్యులకు సూచించారు. అనంతరం విపక్షాల ఆందోళన కొనసాగడంతో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ఇదిలా ఉండగా, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతను మరింత బలోపేతం చేయడానికే ఈ సవరణలు తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అయితే, ఇవి సమస్యకు శాశ్వత పరిష్కారం కావని, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిపై ప్రభుత్వం ముందుగా సమాధానం చెప్పాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

# ఎల్‌నినోను దృష్టిలో పెట్టుకుని సాగు చేయాలి

- రైతులకు సూచించిన వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి



**ప్రజానావ, హైదరాబాద్ :** ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ సూచించారు. ముఖ్యంగా పాడి రైతులు పశుగ్రాస అవసరాల కోసం మేత జొన్న సాగు చేపట్టాలని తెలిపారు. అలాగే నగరానికి సమీప ప్రాంతాల్లోని రైతులు రగాయల సాగు చేపట్టడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న విత్తన మేళాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు, వర్షాభావ పరిస్థితులపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతు వేదికల్లో కందులు, పెసలు, మినుములు, రగాయల విత్తనాలు, మేత జొన్న విత్తనాలు తదితర నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఈ విత్తన మేళ 29 వరకు రైతులకు అందుబాటులో ఉంటుంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రాంత పరిస్థితులకు అనులమైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు వాతా వరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిధి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ

**ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో, వీసీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సోమవారం గరీబ్‌పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే ఆరోగ్య పరిరక్షణ, జీవనశైలి మార్పులు, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా సింగరేణి సంస్థ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు సింగరేణి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గరీబ్‌పేట్ సర్పంచ్ దివ్యతేజ, హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఎం.ఆర్.. ప్రసాద్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ గోపు కుమార్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో తొలిముద్ద కార్యక్రమం ప్రారంభం

**ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధిలోని పంజాబ్‌గడ్డ అంగన్‌వాడీ ంద్రంలో సోమవారం 'బాల భరోసా' కార్యక్రమంలో భాగంగా 'తొలి ముద్ద' కార్యక్రమాన్ని కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల భరోసా కార్యక్రమం అభినందనీయమని అన్నారు. అంగన్‌వాడీ ంద్రాల్లో పిల్లలకు అందించే టిఫిన్‌ను రుచికరంగా, నాణ్యంగా, పరిశుభ్రంగా తయారు చేసి సకాలంలో అందించాలని అంగన్‌వాడీ టీచర్లు ముంతాజ్, భాగ్యరేఖ, శైలజలకు సూచించారు. చిన్నారులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, శారీరక మరియు మానసిక వికాసం మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# మహేశ్వరం పారిశ్రామక పార్క్‌ను సందర్శించిన సీఎస్

- అక్కడ పరిశ్రమల ఉత్పత్తులను పరిశీలించిన అధికారులు
- రూ.284.02 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి
- పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందన

**ప్రజానావ, హైదరాబాద్ :** ఈ–సిటీ మహేశ్వరం పారిశ్రామిక పార్కులలో పలు పరిశ్రమలను సి.ఎస్ సంజయ జాజు సందర్శించారు. సి.ఎస్ తో పాటు టి.జి.ఐ.ఐ.సి. స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శశాంకతో పాటు సీనియర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ముందుగా,మెసర్స్ ప్రీమియర్ ఎనర్జీస్ ఫోటోవోల్టాయిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. ఈ–సిటీలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన ఈ సంస్థ సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారీచేస్తోంది. రూ.1,240 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమలో ప్రస్తుతం 1,200 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అనంతరం అవాంటెల్ లిమిటెడ్ పరిశ్రమను సీ.ఎస్ సందర్శించారు. ఈ సంస్థ 4 ఎకరాల విస్తీర్ణంలో ఈ–సిటీలో ఉన్న ఈ పరిశ్రమ హైటెక్ రక్షణ ఎలక్ట్రానిక్స్, శాటిలైట్ పేలోడ్ వ్యవస్థలు, గ్రౌండ్ స్టేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రధానంగా చేపడుతోంది. రూ.59.22 కోట్ల పెట్టుబడితో ఉన్న ఈ సంస్థలో 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మంఖాల్ పారిశ్రామిక పార్క్ ను సందర్శించి, మెసర్స్ చిరిపాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ పరిశ్రమను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. ఇందులో కోటింగ్, మెటలైజింగ్, స్లిట్టింగ్ మరియు రీసైక్లింగ్ ఉత్పత్తులు జరుగుతాయి. కాగా, తమకు. టాయిం చిన స్థలంలో ఈ చిరిపాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ సంస్థ తన తయారీ యూనిట్‌ను విజయవంతంగా నెలకొల్పి, ప్రాజెక్టుతో పాటు విస్తరణ ప్రాజెక్టును కూడా పూర్తి చేసింది. ప్రస్తుతం ఈ యూనిట్ వాణిజ్య ఉత్పత్తి నిర్వహిస్తూ రూ.284.02 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి కల్పిస్తోంది. అనంతరం, మహేశ్వరం జనరల్ పార్క్‌లోని మెసర్స్ విప్రో ఎంటర్‌ప్రైజెస్ (ప్రైవేట్) లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. చివరిగా మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను సంజయ్ జాజు సందర్శించారు. అత్యాధునిక రత్నాలు, ఆభరణాల తయారీ యూనిట్ స్థాపన కోసం టాయించారు. ఈ సంస్థకు టాయించిన స్థలంలో తయారీ యూనిట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసి విస్తరణ ప్రాజెక్టులను పూర్తి చేసింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందిస్తూ, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి మరింత వేగం తీసుకురావాలనిసీ.ఎస్ సంజయ్ జాజు అధికారులను కోరారు.

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

(మొదటిపేజీ తరువాయి)



సంబంధించిన కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు వెలువడ్డా యి. హైకోర్టు ఆదేశాలు అమల్లో ఉండగానే హైడ్రా అధికారులు ఫెన్సింగ్‌ను తొలగించారని ఆరోపిస్తూ శాంతా శ్రీరామ్ కన్స్‌ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా రంగనాథ్‌పై ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదయ్యాయని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉన్నతా ధికారిగా ఉన్న వ్యక్తి పలుమార్లు కోర్టు ఆదేశాలను ధిక్క రించడం రూల్ ఆఫ్ లాకు విరుద్ధమని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన్ను అదే పోస్టులో కొనసా గించడం సరికాదని స్పష్టం చేసింది.

## పిటిషనర్ ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధం

రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకొని పూర్తి అఫిడవిట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. తన అఫిడవిట్‌లో రంగనాథ్ కోర్టులకు క్షమాపణలు తెలుపుతూ, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి గౌరవం, విశ్వాసం ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం ప్రవేశించలేదని, పిటిషనర్ చేసిన ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని వివరణ ఇచ్చారు. అయితే, ఈ వివరణతో సంతృప్తి చెందని హైకోర్టు, కోర్టు ఉత్తర్వుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

# శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

- ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా
- చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం



**న్యూఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ సుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, వలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడదదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ సుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, వలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు డా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు

- వరుసపెట్టి దాడులు చేస్తున్న ఏసీబీ
- వందల కోట్లలో అక్రమాస్తుల గుర్తింపు

**ప్రజానావ, హైదరాబాద్ :** రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ మరోమారు కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవలి కాలంలో వరుసపెట్టి పెద్దపెద్ద చేపలను పట్టేస్తోంది. చిన్నాచితక సులు నమోదు అవుతున్నా, పెద్ద చేపల విషయంలో ఎసిబి పక్కాగా సమాచారం సేకరించి దాడులు చేస్తోంది. దాడుల్లో వందల కోట్ల ఆస్తులను గుర్తించి సీజ్ చేస్తోంది. అవినీతి పట్ల ప్రభుత్వం డా కఠినవైఖరి అవలంబిస్తున్న సంతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలతో నిత్యం సంబంధం ఉండే శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉందనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ ఆయా శాఖల అధికారులపై దృష్టి ంద్రీకరించింది. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చిన ఫిర్యాదులు, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాల నుంచి అందిన సమాచారం ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులు డబెట్టిన 100 మంది అధికారులపై నిఘా కొనసాగుతోంది. ఇప్పటి 65 మంది అధికారులపై ప్రాథమిక స్థాయిలో సమాచారం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఏసీబీ దృష్టిలో అత్యధికంగా రెవెన్యూ, పోలీస్, జీహెచ్‌ఎంసీ, ఆర్టీఏ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాఖలు ప్రజల కు నేరుగా సేవలు అందించే విభాగాలు కావడంతో లంచాలు, అక్రమ లావాదేవీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గతంలో వచ్చిన ఆరోపణలు సూచించాయి. వలం ఫిర్యాదుల ఆధారంగా కాకుండా గత ఆరు నెలలుగా అనుమా నిత అధికారుల ఆర్థిక లావాదేవీలు, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలు, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తులు, బినామీ లావాదేవీలు వంటి అంశాలపై ఏసీబీ నిఘా పెట్టినట్లు సమాచారం. దీని కోసం వీడియో రికార్డింగ్‌లు, డాక్యుమెంటరీ ఆధారాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, బ్యాంకింగ్ లావాదేవీలు వంటి సాక్ష్యాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పక్కా ఆధారాలు లభించిన తర్వాతే దాడులు, సులు నమోదు చేసే విధానాన్ని ఏసీబీ అనుసరిస్తోంది.

# ఏ విద్యార్థి ఆకలితో ఉండొద్దు

(మొదటిపేజీ తరువాయి)

అల్పాహారంతో పాటు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందిస్తామని వెల్ల డించారు.

## అధికారం ప్రదర్శించడం కాదు..

పాలన అంటే అధికారం ప్రదర్శించడం కాదని, ప్రజల సంక్షే మానికి పునాదులు వేయడమేనని భట్టి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్య భద్రత, సన్నబియ్యం పంపిణీ, రైతులకు నేరుగా పెట్టుబడి సాయం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, హారే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తులో పోలీసులపై కారుతో దూసుకెళ్లిన యువకుడు

- కానిస్టేబుల్‌కు గాయాలు..
- మరో ఇద్దరికి స్వల్ప గాయాలు
- పారిపోయేందుకు యత్నించిన నిందితులు
- హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు

**ప్రజానావ, హైదరాబాద్ :** డ్రగ్స్ మత్తులో ఉన్న ఓ యువకుడు తనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై కారుతో దూసుకెళ్లిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. ఈ ఘటనలో ఓ హెడ్ కానిస్టేబుల్ కాలుకు తీవ్ర గాయాలు కాగా, ఇన్‌స్పెక్టర్‌తో పాటు మరో కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడు సైఫ్‌పై అబిడ్స్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం సులు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. అబిడ్స్ ప్రాంతంలో డ్రగ్స్ కొనుగోలు, విక్రయాలు జరుగుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మహేందర్ యాదవ్‌కు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఆయన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అబిడ్స్ పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఓ కారు అబిడ్స్ చేరుకుంది. కారులోని వ్యక్తికి మరో వ్యక్తి వచ్చి అనుమానాస్పద ప్యాకెట్ అందజేయగా, అక్కడే మాటువేసిన పోలీసులు ప్యాకెట్ ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారులో ఉన్న నిందితుడిని బయటకు దిగాలని ఆదేశించారు. యితే కారు పక్కకు తీస్తున్నట్లు నటించిన నిందితుడు ఒక్కసారిగా రివర్స్‌లో వేగంగా నడిపాడు. ఈ సమయంలో అడ్డుకునేందుకు ప్రయత్నించిన హెడ్ కానిస్టేబుల్ మహేందర్ కాలు పూదుగా కారును ఎక్కించడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఇన్‌స్పెక్టర్ శ్రీకాం త్‌తో పాటు మరో కానిస్టేబుల్‌కు డా గాయాల య్యాయి. నిందితుడు అక్కడి నుంచి పరారయ్యేం దుకు ప్రయత్నించగా, ఇన్‌స్పెక్టర్ తన బృందంతో కలిసి వెంటాడారు. అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో కారును అడ్డుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హుస్సేనీ ఆలం ప్రాంతానికి చెందిన సైఫ్‌గా పోలీసులు గుర్తించారు. మరోవైపు, కానిస్టేబుల్ మహేందర్ యాదవ్‌ను వెంటనే సోమాజిగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ కాలును పరీక్షించిన వైద్యులు విరిగినట్లు నిర్ధారించి చికిత్స అందిస్తున్నారు. మహేందర్ ఫిర్యాదు మేరకు నిందితుడు సైఫ్‌పై అబిడ్స్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సైఫ్‌ను అదుపులోకి తీసుకుని డ్రగ్స్ వ్యవహారంతో పాటు ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం
- యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్



**ప్రజానావ, హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థి, యువత జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. మరోవైపు యువత ఎన్నికల్లో పోటీ చేసేలా వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కొత్త డ్రామా షురూ చేశారని విమర్శించారు. ఈ క్రమంలో విద్యాశాఖ వైఫల్యాన్ని అంగీకరిస్తూ యవ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖను టాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, న్యాయశాఖ తదతర శాఖలను సిఎం సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని ఆయన మీడియా సమావేశంలో మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఖర్గేను తీసేసి యువనేతను ఎన్నుకోవచ్చు కదా..? అని ప్రశ్నించారు. భాజపా జాతీయ అధ్యక్షుడిగా యువ నాయకుడు నితిన్ నబీన్‌ను చేశామని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని డైవర్ట్ చేయడాని.. 21 ఏళ్లకు పోటీ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి, స్కూటీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించ కుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీజీ వ్యవహారంలో ంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నిజాయితీ చాటుకున్నారని, తెలంగా ణలో రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించకుండా తాత్సారం చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. విద్యార్థులు, యువత జీవితాల తో చెలగాటమాడు తున్న రేవంత్ రెడ్డి సర్కార్ క్యాండిల్ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అదే క్యాండిల్‌తో విద్యార్థులు, యువత వారిని తగలబెడతారన్నారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో విదేశీ హస్తం ఉందని ఆరోపించారు. యువత, కాంగ్రెస్ నిరసనలతో ంద్రం దిగి వచ్చిందనే మాటలు అవాస్తమన్నారు. యువతకు 21 ఏళ్ల ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలన్న రేవంత్ వ్యాఖ్యలను రాంచందర్‌రావు ఖండించారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం సీఎంకు లేదని, ఈ అంశం ంద్ర ఎన్నికల సంఘం, ంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. యువతను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

# మళ్లీ వర్ష సూచన

(మొదటిపేజీ తరువాయి)

మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, రంగారెడ్డి, సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ, వరంగల్ తదితర జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, వాగులు, వంకలు పొంగిపొర్లడం, రహదారులపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు మినహా వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలకు వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.

## 43శాతం వర్షపాతం లోటు

వాయవ్య బంగాళాఖాతం, ఉత్తర ఒడిశా–పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని, ఇది మరింత బలపడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఈ నెల 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా, జూలై నెలలో తెలంగాణలో సాధారణంగా 227.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా, ఇప్పటివరకు 109.7 మిల్లీమీటర్లు మాత్రమే కురవడంతో 43 శాతం వర్షపాతం లోటు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

- రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు: ఆర్ఎస్

ప్రజానావ, హైదరాబాద్ : వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేయడంపై బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. రంగనాథ్ వూదున్న 63 కోర్టు ధిక్కరణలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయ స్థానం ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని, రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని హైకోర్టు తెలిపిందన్నరు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంపదెబ్బలాంటిద న్నారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం డా తెలంగాణను పరిపాలించే నైతిక అర్హత లేదని ఇవాళ హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా తేలిపోయింది. లక్షమంది పోలీసులున్న ఈ రాష్ట్రంలో హోంమంత్రి అయిన సిఎం హైకోర్టు స్థానిక పోలీసులెవరూ డా తెలంగాణ ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడ లేరు. అందుకు ఆర్మీ అధికారుల ను ఆదేశించింది.. అంటే అసలు వూకు ఇక నైతిక హక్కు ఎక్కుడుందని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రభు త్వం ల్చివేతల ప్రభుత్వం. విధ్వంసకర ప్రభుత్వం. లగచర్లలో, వెలుగు మట్లలో నాశనం చేశారు. సున్నం చెరువు పేరుతో, బహదూర్ గూడ పేరుతో, లోతుకుం టలో ఎక్కడ చూసినా విధ్వంసమే. ఆ విధ్వంసం చేస్తూనే మరో వైపు పేదల భూములను వూ సొంత సోదరు లు, వూ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కబ్జాలు చేస్తు న్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. హైడ్రాను అడ్డం పెట్టుకుని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారతి పోర్టల్‌ను తీసుకొని దొడ్డి దారిన దాదాపు 22 వేల ఎకరాల భూముల హక్కులను రాత్రికి రాత్రే ఎమ్మా ర్వో, ఆర్డీవోల సంతకాలు లేకుండా బదలా యించారు. అందు నేను గతంలో తెలంగాణ ప్రభు త్వంలో పనిచేసిన అధికారిగా, సోదరుడిగా, ప్రభుత్వ అధికారులకు చెబుతున్నా దయచేసి రాజ్యాంగాన్ని పాటించండి. చట్టాన్ని పాటించండి.. కోర్టులు ఇచ్చిన ఆదేశాలను దయచేసి అతిక్రమించకండని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.

# విదేశీ యువతిపై లైంగిక దాడికి యత్నం

ప్రజానావ, హైదరాబాద్: ప్రియుడిని కలిసేం దుకు నెదర్లాండ్స్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ విదేశీ యువతిపై అతడి స్నేహితుడు లైంగిక దాడికి యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నెదర్లాండ్స్‌కు చెందిన 36 ఏళ్ల యువతి తన ప్రియుడిని కలిసేందుకు మార్చి నెలలో హైదరాబాద్‌కు వచ్చి గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండాపూర్‌లోని ఓ ఫ్లాట్‌లో అతడితో కలిసి నివసిస్తోంది. ప్రియుడు ఇంట్లో లేని సమయంలో అతడి స్నేహితుడు తరచూ ఫ్లాట్‌కు వచ్చేవాడని, ఈ క్రమంలో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక దాడికి యత్నిం చినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయాన్ని యువతి తన ప్రియుడికి తెలియజేయగా అతడు నిందితుడిని మందలించి నప్పటికీ అతడి వేధింపులు కొనసాగినట్లు వెల్లడించింది. వేధింపులు తట్టుకోలేక బాధితురాలు అనంతరం స్వదేశానికి వెళ్లిపోయినా, నిందితుడు ఫోన్ కాల్స్ ద్వారా ఆమెను వేధించడం ఆపలేదని తెలిపింది. దీంతో నెదర్లాండ్స్‌లోని భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) సహకారంతో బాధితురాలు ఆన్‌లైన్ ద్వారా గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా, పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## తప్పు చేసి రాజీనామా చేసిన మంత్రికి

# పార్లమెంట్‌లో ఘన స్వాగతమా?

- విద్యార్థుల జీవితాలు నాశనం చేసి ఘనకార్యం చేసినట్లు సెలబ్రేషన్సా?
- యువతకు బీజేపీ ఏం సందేశం ఇస్తుందంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపాటు

ప్రజానావ, హైదరాబాద్: రాజీనామా చేసిన తర్వాత పార్లమెంట్ కు వచ్చిన ధర్మేంద్ర ప్రధాన్ కు ఘనస్వాగతం పలుకుతూ జిందాబాద్ లు కొట్టటం పై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా బీజేపీ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలని భావిస్తుందని ప్రశ్నిస్తూ ఎక్స్ లో ట్వీట్ చేశారు. ఇప్పటికే కేంద్రంపై తీవ్రమైన అసం తృప్తి, అపనమ్మకంతో ఉన్న ఈ తరం యువతను ఈ సంఘటన మరింత రెచ్చగొట్టేలా ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పశ్చాతాపం, జవాబు దారీ తనంతో కూడింది కాదని ఈ సంఘటన ద్వారా తెలుస్తుందన్నారు. కేవలం ప్రజల్లో ఉన్న ఆగ్రహం నుంచి తప్పించుకోవటానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పేరుతో బీజేపీ నాటకం ఆడిందన్నారు. పార్టీ పట్ల విధేయంగా ఉంటే ప్రభుత్వంలో ఎన్ని తప్పులు చేసిన సరే పట్టించుకోరన్నది స్పష్టంగా తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలను ఆగం చేసిన ధర్మేంద్ర ప్రధాన్, బీజేపీ లు తమ వైఫల్యాలను సైతం ఏదో ఘనకార్యం చేసినట్లు ఊరేగింపులు చేయటం చూస్తుంటే మనం ఎక్కడికి పోతున్నామనే ఆవేదన కలుగుతుందన్నారు.

### టీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపెల్లి మాధవి



తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపెల్లి మాధవిని నియమిస్తూ సంస్థ ఫౌండర్ చైర్‌పర్సన్ కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని ఆమె ప్రకటించారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్న తెలంగాణ జాగృతికి ఇకపై మారిపెల్లి మాధవి రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఈ ప్రాంత సాంస్కృతిక వైభవం, చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించి ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో కల్వకుంట్ల కవిత 2006లో తెలంగాణ జాగృతిని స్థాపించారు. తెలంగాణ పల్లెలకే పరిమితమైన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో సంస్థ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల ద్వారా మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు కావడానికి తెలంగాణ జాగృతి విశేష కృషి చేసిందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కొనసాగిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ చైర్‌పర్సన్‌గా సంస్థకు మార్గనిర్దేశం చేయనున్నారు. సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృత స్థాయిలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో మారిపెల్లి మాధవిని రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించినట్లు వెల్లడించారు.

### కాలు కోల్పోయిన కార్మికుడికి డ్యూటీ ఫిట్ సర్టిఫికెటా?

రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయి డ్యూటీ చేయలేని స్థితిలో ఉన్న కార్మికుడు మెడికల్ అన్ ఫిట్ కోసం దరఖాస్తు చేసుకుంటే డ్యూటీ ఫిట్ అంటూ సర్టిఫికెట్ ఇస్తారా అంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కాలు కోల్పోయిన కార్మికుడు ఏ విధంగా విధులు నిర్వహించగలడో సింగరేణి యాజమాన్యం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మోసం తన నైజం అని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నిరూపించుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వహించలేని స్థితిలో ఉన్న కార్మికుల వారసులకు ఉద్యోగాలు దక్కకుండా చేసి సింగరేణిని యాజమాన్యం కుట్ర చేస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటుకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే నామమాత్రంగా మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నారని ఈ సంఘటనతో తేలిపోయిందని చెప్పారు. మెడికల్ అన్ ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని అన్ ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు.లేదంటే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మరో పోరాటం తప్పదని హెచ్చరించారు.

### మరో 19 అసెంబ్లీ నియోజకవర్గాలకు టీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం

తెలంగాణ రక్షణ సేన సంస్థాగత బలోపేతంలో భాగంగా మరో 19 అసెంబ్లీ నియోజకవర్గాలకు, 9 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత నియమించారు. ఇప్పటికే 23 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను ప్రకటించిన ఆమె, రెండో విడతలో మరో 19 స్థానాలకు నియామకాలు చేపట్టారు. ఈ విడతలో కూడా బీసీలకు పెద్దపీట వేస్తూ మొత్తం 19 అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల్లో 10 మందికి అవకాశం కల్పించారు. పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో పాటు పలు కీలక పదవులను కూడా భర్తీ చేశారు. తెలంగాణ రక్షణ సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా పడాల మనోజ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కనగల చైతన్య, ఉపాధ్యక్షురాలిగా అయిలి కవితను నియమించారు. తెలంగాణ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జానపాటి రాము యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మునుకుంట్ల నవీన్ గౌడ్, ఉపాధ్యక్షురాలిగా చింతలపాటి రాధశ్రీకి బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అల్లంపల్లి రామకోటి, ప్రధాన కార్యదర్శిగా గొరిగె నర్సింహ్, ఉపాధ్యక్షులుగా కుసుమ రజిత, ఈదులకంటి శైలజ గౌడ్‌లను నియమించారు. పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాలలో భాగంగా గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నడిపెల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కుందూరు దేవేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలిగా సుమలత సుధాకర్ శర్మను నియమిస్తూ కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

ప్రజానావ, పెద్దపల్లి : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి. మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ హక్కు దారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని నాపై భౌతిక దాడికి పాల్పడే ఇంటి నుంచి వెళ్ళకూడదు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నేడు నేరెళ్లకు టీఆర్ఎస్ చీఫ్ కవిత రాక

- నేరెళ్ల బాధితుడు గోపాల్ కుటుంబ సభ్యుల పరామర్శ

ప్రజానావ, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరేళ్ల గ్రామంలో మంగళ వారం టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి మజీద్ ప్రకటించారు. పోలీసుల థర్డ్ డిగ్రీ చర్యలకు అనారోగ్యం పాలైన నేరెళ్ల బాధితుడు గంధం గోపాల్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శిం చేందుకు ఈనెల 28న నేరెళ్లకు టిఆర్ఎస్ చీఫ్ కవిత రానున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి

- టీయూడబ్ల్యూజేహెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యుడు అంకరి ప్రకాష్

ప్రజానావ, పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టియుడబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్– 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50 శాతం రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని సావదాణంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.



జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని వందకు వందశాతం అర్హత గల జర్నలిస్టులందరికి అక్కడేషన్ కార్డు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవి కుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# భీమేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు వరుణయాగం

### లోకకల్యాణార్థం ప్రత్యేక పూజలు

ప్రజానావ, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ మూడు రోజుల పాటు వరుణయాగాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం (అభిషేకం) ఏకాంతంగా నిర్వహించ బడనుంది. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీ గురువారం నుండి ఆగస్టు 1వ తేదీ శనివారం వరకు సత్వర సద్యఃసువృష్టి (సకాల వర్షప్రాప్తి) కోసం ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణయాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు. జూలై 30వ తేదీ గురువారం ఉదయం నుంచి స్వస్తి పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణ జపాలు, శ్రీ స్వామివారికి సంతత ధారాభిషేకం, వరుణయాగ హోమం, జపానుష్ఠానాలు నిర్వహించబ డతాయి. అదేవిధంగా దేవస్థానం పరివార, అనుబంధ ఆలయాలలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, విరాట పర్వ పారాయణాలు, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వరుణ యాగ ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పరిశీలించారు. ఆమె వెంట ఏఈ రాజేష్ గారు, ఏఈ రామకృష్ణారావు, ఆలయ పర్యవేక్షకులు నరేందర్.ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు శ్రీ నమిలికొండ ఉమేష్ గారు, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వేములవాడ దేవస్థాన ఉద్యోగులకు పదోన్నతులు

ప్రజానావ, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు లభించాయి. దేవస్థానం ఈఓ ఎల్. రమాదేవి ఉత్తర్వులు జారీ చేసి, పదోన్నతి ఆదేశాలను అందజేశారు. పారువెల్లి భాను శర్మను ప్రధాన అర్చకుడిగా, కూరగాయల శ్రీనివాస్‌ను సీనియర్ అసిస్టెంట్‌గా, మేకల వెంకటేష్‌ను జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఈఓ రమాదేవి పదోన్నతి పొందిన ఉద్యోగులను అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధికి అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ నవీన్, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, ఆలయ ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.






# గ్రీవెన్స్ డే ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

- ప్రజలకు అందుబాటులో పారదర్శక పోలీసు సేవలే లక్ష్యం
- వినతులపై సంబంధిత అధికారులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాలు

ప్రజానావ, రామగుండం: రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అందిన ప్రతి వినతిని చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి భయం, మధ్యవర్తుల ప్రమేయం లేదా పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు మరింత చేరువై శాంతిభద్రతలను పరిరక్షిస్తూ పారదర్శకమైన సేవలు అందించడమే రామగుండం పోలీస్ కమిషనరేట్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొల్వాయి ఎత్తిపోతలను ప్రారంభించండి

### రైతులతో కలసి పరిశీలించిన జీవన్‌రెడ్డి

ప్రజానావ, జగిత్యాల : జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలం కొల్వాయి మండలం ఎత్తిపోతల పథకాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాలిపోయిన మోటార్లను పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో నీళ్లు అందక సాగు చేయడం లేదని రైతులు వాపోయారు. విద్యుత్ డీఈ, ఎస్ఈలతో జీవన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. కొల్వాయి ఆరేపల్లి లో మోటార్లు మరమ్మతు చేయించాలన్నారు. ఏడాదికాలంగా మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. అధికారులు అంచనాలు రూపొందించేది ఎప్పుడు? నీళ్లు అందించేది ఎప్పుడని ప్రశ్నించారు. రైతుల అదృష్టం కొద్ది కాలువలో నీళ్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు మోటర్లు మరమ్మతు చేపట్టి పంపులు వినియోగించాలని కోరారు ఈనెల 31లోగా మోటార్ల మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల రీప్లేస్మెంట్ చేయగలిగితే ఖరీఫ్ పంట సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే పంటలు ఎండిపోవడానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నీళ్లు ఉండి కూడా పంటలు పండించుకోలేని దుస్థితి రాకుండా చూడాలని కోరారు. అన్ని పంపు సెట్లు వినియోగంలో తీసుకువచ్చి ఖరీఫ్ పంటకు నీరు అందించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిస్థిని అంచనావేసేందుకు అధికారులు పంపుసెట్లు పరిశీలించాలని అధికారులకు సూచించారు.

# ఆదర్శంగా మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్

- స్కూల్‌ను సందర్శించిన సీఎస్ సంజయ్ జాజు

ప్రజానావ, హైదరాబాద్ : మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిదునాక్స్మికంగా సందర్శించారు. సోమవారం మోడల్ స్కూల్‌ను సందర్శించి పాఠశాలలో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశిరచుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ముందుకు సాగాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు డా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సాంతిక వనరులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, వసతి గృహాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులు, అధికారులతో సవృక్ష నిర్వహించిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వసతుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ÷ఠశాల సమయాల్లో విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు సేవలను పాఠశాల వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటిన ప్రధాన కార్యదర్శి, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీ శశాంక్, శ్రీ కృష్ణ ఆదిత్య జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జవాబుదారీతనం కోల్పోవడంతోనే

# ప్రజా ఉద్యమాలు!

అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలూ కాదు..అంతం డా కాదని పాలకులు గుర్తించాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకుల భావిస్తే అంతకుమించి మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొ చ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు.

దేశంలో యువత తక్షణ స్పందన కోరుకుంటోంది. సమస్యలపై తక్షణ చర్యలను కోరుతోంది. రాజకీయ నాయకులు లేదా పాలకులు సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. కావాలనే తాత్సారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరాశా, నిస్పృహలు ఉన్నాయి. ఏ సమయంలో చేయాల్సిన పనిని అప్పుడే చేయడం లేదు. నాన్చివేత ధోరణి కారణంగా దేశం అడుగు ముందుకు వేయడం లేదు. జీఎస్టీని తీసుకుని వచ్చి గొప్పలు చెప్పారు. ప్రజలు దీనికి బలవుతున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు జీఎస్టీ శ్లాబ్‌లను తగ్గించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహార ధరలు పెరుగుతున్నా పట్టింపు లేదు. మందుల మాఫియాను అరికట్టడం లేదు. అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలూ కాదు..అంతం డా కాదని పాలకులు గుర్తించాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకుల భావిస్తే అంతకుమించి మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొచ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు. ఆరోరోజు కూడా విపక్షాలు ప్రధాని మోడీ, అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సభాసమయాన్ని వృధా చేస్తున్నాయి. ఇది ప్రజల సమయం, ప్రజలు ఇచ్చిన అధికారం అని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే.. పార్లమెంటులో గబ్బిలాల్లా ఏళ్ల తరబడి పట్టుకుని వేళ్లాడుతున్న నేతలను డా తొలగించడానికి ఉద్యమించక తప్పదేమో. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో అనేక సందర్భాలలో జరిగాయి. దశాబ్దాల క్రితం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేసిన ఉదంతాలు డా ఉన్నాయి. కానీ ఇప్పుడే ఎందుకింత ఉద్యమం జరిగిందంటే కారణం యువతలో ఉన్న ఆక్రోశమని గుర్తించాలి. నాయకుల తీరుపట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరాశా నిస్పృహలు పెరిగిపోతున్నాయని గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే మూల స్తంభాలు తమ బాధ్యతల నుంచి దూరం జరగడం కూడా ప్రస్తుత దుస్థితికి కారణం.చట్టసభల్లో సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కారం చూపడం లేదు. అసలు సమస్యలనే గుర్తించడం లేదు. ఇకవాటిపై చర్చల గురించి ఆలోచన తరవాత. ప్రధాన ప్రతిపక్షం సమస్యలపై చర్చ చేయకుండా సభను స్తంభింప చేయడం మాత్రమే చేస్తోంది. అధికార పక్షం ప్రజల సమస్యలకు జవాబు ఇవ్వండ లేదు. వలం తమ స్వప్రయోజనాల కోసం పార్లమెంటును నడపుతున్నారా అన్న భావన కులుగుతోంది. బొద్దింకలు చేపట్టిన ఆందోళన విరమణతో ప్రస్తుత సమస్య తాత్కాలికంగా సమసిపోతే పోవచ్చు. కానీ ప్రధాన వ్యవస్థలు తమ బాధ్యతను గుర్తించి మెలగని పక్షంలో మరో సమస్య వచ్చినప్పుడు ఆందోళనలు ఇంతకు మంచి ఊపందుకుంటాయి. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్నందువల్లే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. దానిని బలహీనపరచడమంటే ప్రజాస్వామ్యం మనుగడే ప్రమాదంలో పడుతుంది. వ్యవస్థలకు వ్యతిరేకంగా కాకుండా వాటిల్లో జవాబుదారీ తనాన్ని తీసుకురావడానికి పోరాడవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్నది అదే కనుక నేతలు తమ పద్ధతిని మార్చుకుంటే మంచిది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక సామాన్యుడైన అభిజీత్ దీప్కే ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీ వెనుక నిలబడడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలు ఓ రకంగా తమ ఉనికిని కోల్పోయానే చెప్పాలి. వారు చేయాల్సిన పనిని వారి పార్టీలు చేయలేకపోయాయి. ఈ దుస్థితి ఎందుకొచ్చిందో రాజకీయ పార్టీలు ప్రశ్నించుకోవాలి. సామాన్య ప్రజలు చేపట్టిన ఆందోళనకు దిగి రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో పాలకులు డా గ్రహించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను, ప్రత్యర్థులను భయపెడుతూ ఎంతో కాలం మనుగడ సాగించలేమని పాలకులు గుర్తించాలి. ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలను ఆచరించి అమలు చేస్తామన్న నమ్మకాన్ని పాలకులు ప్రజల్లో కల్పించాలి. పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన తరవాతనే ంద్ర ప్రభుత్వ పెద్దలు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్ని కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశాబ్దాలుగా సమస్యలను నానపెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకలు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్ముకు జవాబు దారీ తనాన్ని అలవర్చుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళనలు మరింత ఉదీథంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. దానిని అధిగమించకపోతే పాలకులకు ఎదురుదెబ్బలు తప్పవు.

సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్ని కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటు లో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశా బ్దాలుగా సమస్యలను నానపెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకలు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్ముకు జవాబు దారీ తనాన్ని అలవర్చుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళన లు మరింత ఉదీథంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది.

EDITORIAL

## మోత్కూరు జెడ్పీ పాఠశాలకు అడ్మిషన్ల జోష్

- 155 కొత్త ప్రవేశాలతో యాదాద్రిలో తొలి స్థానం
- ఉమ్మడి నల్లగొండలో మూడో ర్యాంకు

**ప్రజానావ, మోత్కూరు:** ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందించవచ్చని నిరూపిస్తూ మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరోసారి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ విద్యా సంవత్సరంలో 200 కొత్త అడ్మిషన్ల లక్ష్యంతో ముందుకెళ్లిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో 155 మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందారు. ఈ ఘనతతో యాదాద్రి భువనగిరి జిల్లాలో తొలి స్థానాన్ని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు నాయకత్వంలో ఉపాధ్యాయులు వేసవి సెలవుల సమయంలోనే కార్యాచరణ ప్రారంభించి తల్లిదండ్రులను నేరుగా కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లడంతో పాటు సామాజిక మాధ్యమాలు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడంతో మండలంలోని పలు గ్రామాల నుంచి విద్యార్థులు వివిధ తరగతుల్లో చేరారు. పాఠశాలలో క్రమశిక్షణ, అంకితభావంతో కూడిన బోధన, నాణ్యమైన విద్య ఫలితంగానే ఇటీవల నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో 564 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. అలాగే 500కు పైగా మార్కులు సాధించిన 21 మంది విద్యార్థులు ప్రతిభ చాటగా, వారిలో 11 మంది డీఆర్‌డీవీ విద్యాసంస్థల్లో సీట్లు పొందారు. మరో విద్యార్థిని ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించి పాఠశాలకు మరింత గౌరవం తీసుకొచ్చింది. ఈ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే అభినందించగా, మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శ ప్రభుత్వ పాఠశాలగా గుర్తింపు పొందుతోంది. ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుండగా, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని నిరూపించిన ఉపాధ్యాయులపై జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

- అక్బరుపేట - భూంపల్లి మండలాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుదాం
- ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అభివృద్ధికి వేగం
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి




**ప్రజానావ, సిద్దిపేట :** అక్బరుపేట–భూంపల్లి మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. భూంపల్లి రైతు వేదికలో నిర్వహించిన మండల అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో రైతుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దొడ్డు వడ్లకు బదులుగా దశలవారీగా సన్న వడ్ల సాగును ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు పామాయిల్ వంటి వాణిజ్య పంటల సాగు చేపట్టేలా అధికారులు, సర్పంచులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వాణిజ్య పంటలతో రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. కూడవెల్లి వాగు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన ఆయన, గ్రామాల వారీగా సమగ్ర నివేదిక అందిస్తే అవసరమైన విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరుకు ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ నీటితో పాటు పాత బోర్ల వినియోగం కారణంగా గ్రామపంచాయతీలపై భారీ విద్యుత్ బిల్లుల భారం పడుతోందని పేర్కొంటూ ప్రతి గ్రామంలో నల్లాలకు వాల్వులు ఏర్పాటు చేసి అవసరమైన సమయంలో మాత్రమే మిషన్ భగీరథ నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో ప్రతి గ్రామానికి నెలకు రూ.1 లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు ఆదా అవుతుందని తెలిపారు. తదుపరి సమీక్ష సమావేశం నాటికి వాల్వుల ఏర్పాటు పురోగతిపై నివేదిక సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారి శుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, డ్రైనేజీల శుభ్రత, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వర్షాకాలంలో డయేరియా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ నిర్మాణా లు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రతి వారం పురోగతిని సమీక్షించాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించి చిన్నచిన్న సమస్యల కోసం ప్రజలు ప్రజాప్రతినిధులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, అటవీ, ఎక్సైజ్, విద్య తదితర శాఖల అధికారులు తదుపరి సమీక్ష సమావేశానికి పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు. రైతుల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వర్షాభావంలో ఆరుతడి పంటల సాగుకే ప్రాధాన్యం

- విత్తనమేళాలో రైతులకు విత్తనాల పంపిణీ చేసిన కలెక్టర్ హైమావతి
- నీటి పొదుపుతో ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని సూచన




**ప్రజానావ, సిద్దిపేట :** జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విత్తనమేళాను ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని తెలిపారు. సాధారణంగా 256 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 176 మిల్లీమీటర్లే కురిసిందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షపాతం లోటు ఉండగా హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. వరి సాగుకు అధిక నీటి అవసరం ఉంటుందని, ఒక ఎకరా వరి పంటకు రోజుకు సుమారు 25 వేల లీటర్ల నీరు అవసరమవుతుందని, అదే నీటితో ఆరు నుంచి ఎనిమిది ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని తెలిపారు. మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ వంటి పంటలను ఈ నెలాఖరు వరకు, రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, కొర్రలు, అరికెలు, మిల్లెట్స్, ఆముదం వంటి పంటలను ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చని సూచించారు. భూములను ఖాళీగా ఉంచకుండా తప్పనిసరిగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సేద్యం, అంతర పంటలపై సబ్సిడీ అందుబాటులో ఉందని, జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలకు మంచి మార్కెట్ ఉన్నందున రైతులు వాటి సాగుపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ జలసిరి తదితర పథకాల ద్వారా ఫామ్‌పాండ్లు నిర్మించుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతల ఏర్పాటుతో నీటి వృథాను నివారించాలని సూచించారు. గత రబీ సీజన్‌లో జిల్లాలో రికార్డు స్థాయిలో 5.25 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, ప్రస్తుతం ధాన్యం కొరత సమస్య లేదన్నారు. రైతులు ఏ పంట సాగు చేసినా మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, రైతుల అనుభవాన్ని సమన్వయం చేసుకుని లాభదాయకమైన పంటల సాగు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, వ్యవసాయ అధికారులు, మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నీట్ విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

- యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో భారీ కాగడాల ర్యాలీ
- విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్

**ప్రజానావ, యాదగిరిగుట్ట:** ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో భారీ కాగడాల ర్యాలీ నిర్వహించారు. వైకుంఠ ద్వారం నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ నిరసన ర్యాలీలో విద్యార్థులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అత్యంత అమానుషమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను ప్రజాస్వామ్య సమాజం ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు.



## పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణతో ప్రజాధనం సద్వినియోగం చేయాలి
- రూ.61.50 లక్షల సుడా నిధులతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజానావ, ఖమ్మం:** నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్‌లో రూ.61.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని అత్యున్నత ప్రమాణాలతో చేపట్టి పదికాలాల పాటు మన్నికగా ఉండేలా పూర్తి చేయాలని సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఖమ్మం నగర అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని, విశాలమైన రహదారులు, మెరుగైన మౌలిక వసతుల కల్పనతో నగర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రతతో ప్రజారోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం కూడా తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

- దరఖాస్తులను బాధ్యతాయుతంగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి
- ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ డాక్టర్ పీ. శ్రీజ



**ప్రజానావ, ఖమ్మం:** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కే. సక్కుబాయమ్మ గ్రామ సర్వే నంబర్ 257/ఎఏలోని 5 ఎకరాల 26 గుంటల భూమికి జారీ చేసిన నాలా అనుమతిని రద్దు చేసి ఈ–పాస్ పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామ పాలకవర్గ సభ్యులు రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో సురక్షితంగా పునఃప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలని కోరగా, సంబంధిత ఎంపీడీవోకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు పరుపులు, బెడ్లు అందించాలని వినతి సమర్పించగా, సంబంధిత శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో సీహెచ్. రామ్మూర్తితో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే ఫంక్షన్ హాల్స్ సీజ్

- ట్రేడ్ లైసెన్సులు రద్దుతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- పర్యావరణ పరిరక్షణ, బాల కార్మిక నిర్మూలన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలి




**ప్రజానావ, యాదాద్రి భువనగిరి :** పర్యావరణ పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, నీటి సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను ఫంక్షన్ హాల్స్ యజమానులు తప్పనిసరిగా అమలు చేయాలని, వాటిని ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు ఫంక్షన్ హాల్స్‌ను సీజ్ చేసే వరకు కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణతో కలిసి భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఫంక్షన్ హాల్స్ యజమానులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లలోపు బాల కార్మికులను పనిలో నియమించరాదని, ఒకసారి వినియోగించి పారవేసే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి స్టీల్ పాత్రలు, ఆకుల విస్తర్లు, పేపర్ ఉత్పత్తులను ఉపయోగించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టి, వినియోగించిన నీటిని పునర్వినియోగం చేయడంతో పాటు ప్రతి ఫంక్షన్ హాల్‌లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను అమలు చేయని ఫంక్షన్ హాల్స్‌పై చట్టపరమైన చర్యలు తీసు కోవడంతో పాటు అవసరమైతే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాశ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, భువనగిరి పట్టణంలోని ఫంక్షన్ హాల్స్ యజమానులు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణ అభివృద్ధికి కొత్త వెలుగులు

**సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది**

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ పట్టణాన్ని సర్వాంగసుందరంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణ బ్యాటిఫికేషన్‌లో భాగంగా రూ.2.65 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. మొదటి, రెండో బైపాస్ రోడ్లలో 150 విద్యుత్ స్తంభాలు, 300 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అదనంగా రూ.99.40 కోట్లు మంజూరు చేయడంతో మొత్తం రూ.249.40 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటికే 45 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. తిప్పాపూర్ బస్టాండ్ ఆధునీకరణ, కొత్త బ్రిడ్జి నిర్మాణం, బద్దిపోచమ్మ ఆలయం, టూరిజం ప్రాజెక్టులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వేములవాడను ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## చట్టాలపై పట్టు.. ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

- మూడు రోజుల రిఫ్రెషర్ శిక్షణకు శ్రీకారం
- 600 మంది కానిస్టేబుళ్లకు 30 బ్యాచ్‌లుగా శిక్షణ



**ప్రజానావ, ఆదిలాబాద్ :** జిల్లాలోని సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. మొత్తం 600 మంది కానిస్టేబుళ్లకు 30 బ్యాచ్‌లుగా ఈ శిక్షణ అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆధునిక పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది చట్టాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. మారుతున్న నేరాల స్వరూపాన్ని దృష్టిలో ఉంచుకుని బేసిక్ పోలీసింగ్‌తో పాటు ప్రో–యాక్టివ్ పోలీసింగ్ విధానాలను సమర్థంగా అమలు చేయాలని పేర్కొన్నారు. శిక్షణలో దర్యాప్తు ప్రమాణాలు, డయల్–100 సేవల నిర్వహణ, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల పర్యవేక్షణ, నూతన బీట్ సిస్టం, ఆయుధాల వినియోగం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వేలిముద్రల తనిఖీలు తదితర అంశాలపై సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామాలు, కాలనీల్లో ప్రజలకు సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కానిస్టేబుళ్లకు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక చర్యలు తీసుకుని చట్ట అమలులో రాజీ పడొద్దని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. మౌనిక, డీఎస్పీ జీవన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులకు వేగంగా పరిష్కారం చూపాలి

- ప్రతి ఫిర్యాదును గడువులోగా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం
- జిల్లా ప్రజావాణిలో 88 దరఖాస్తుల స్వీకరణ.. శాఖల వారీగా చర్యలకు సూచనలు



**ప్రజానావ, కామారెడ్డి :** ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 88 వినతులను ఆయన స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, పెన్షన్లు, ఉపాధి అవకాశాలు, ఇతర శాఖలకు సంబంధించిన పలు సమస్యలను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన కలెక్టర్ అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని శాఖల వారీగా పరిశీలించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలు బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజతో పాటు జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలకు గడువులోగా పరిష్కారం

- జిల్లా వ్యాప్తంగా 170 వినతుల స్వీకరణ.. శాఖల వారీగా చర్యలకు ఆదేశాలు

**ప్రజానావ, రాజన్న సిరిసిల్ల:** ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 162 దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇదే సందర్భంగా సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు అందగా, వాటిని సంబంధిత అధికారులకు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఒక దరఖాస్తు అందగా, సంబంధిత శాఖ అధికారికి పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి ద్వారా అందిన అన్ని వినతులపై శాఖల వారీగా సమన్వయంతో చర్యలు తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావుతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే కలెక్టర్ స్పందన

- చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ
- ఇటీవల ఎంజేపీ బాలుర విద్యాలయం ప్రిన్సిపాల్ సస్పెండ్
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కు హెచ్చరిక
- శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచన



**ప్రజానావ, సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులు, ఇతర సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? నాణ్యతా ఎలా ఉంది? అని ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె ఇతర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. అక్కడి నుంచి విద్యార్థుల వసతి గదులకు వెళ్లి.. టాయిలెట్లు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**వెంటనే సమస్యలు పరిష్కరించాలి**

విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ను పిలిపించి.. జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వేములవాడ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇటీవల తనిఖీ చేసి.. నిర్వహణలో లోపాలను గుర్తించారు. విచారణ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి పాఠ్యాంశం కీలకమని ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వసతులను సద్వినియోగం చేసుకొని.. విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు.

## రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ విఫలం

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ భారీ ధర్నా



**ప్రజానావ, పెద్దపల్లి :** రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ప్రతిష్టంభనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అసలే తీవ్ర వర్షం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320 కి, డీఏపి బస్తాలను రూ.1350 కి బదులు రూ.1750 కి, ఎన్పీకే బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని కోరారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. 2014 ముందు రైతులు రాష్ట్రంలో ఎదుర్కొన్న విద్యుత్ సమస్యలను ప్రస్తుత అదే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గుర్తు చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించినట్లు నిరంతర 24గంటల ఉచిత విద్యుత్ ను నాణ్యమైన త్రీ ఫేస్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజ కవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంట విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల డబ్బును వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్, మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్ సలేంద్ర రాములు, విన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనెటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- తెలంగాణ తొలి డైరీ టెక్నాలజీ కళాశాలను సందర్శించిన వీసీ డాక్టర్ జ్ఞాన ప్రకాష్

**ప్రజానావ, కామారెడ్డి:** తెలంగాణలోని తొలి డైరీ టెక్నాలజీ కళాశాలను వైస్ ఛాన్సలర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్, రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర సందర్శించి కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసిన వారు కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నూతన విద్యా విధానానికి అనుగుణంగా బోధన అందించాలని సూచించారు. బోధనతోపాటు పరిశోధనలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేలా కార్యాచరణ చేపట్టాలని అధ్యాపకులకు సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాబోధనలో వినియోగిస్తూ విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ ఉదయ్ కుమార్, విభాగాధిపతి డాక్టర్ సతీష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ సురేష్ రాథోడ్, ఉమాపతితో పాటు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎజెండా అంశాలు కౌన్సిలర్ల ఏకగ్రీవంగా తీర్మానం అభినందనీయం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**ప్రజానావ, పెద్దపల్లి :** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరైనరు మొదటగా దేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్, జీవితాంతం భారతమాత సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి , మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమావేశంలోని ఎజెండా అంశములు 39 గాను, కౌన్సిలర్లు 39 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు, (బిఎల్ఓ) మెప్మా ఆర్పీలతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై గౌరవ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 36 వార్డులో ఎస్ఐఆర్ ప్రోగ్రాం పైన ప్రతిఒక్క కౌన్సిలర్ వార్డ్ ఆఫీసర్లు, బిఎల్ఓ ల సహకారంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమైతే వార్డులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు - ఓపీఎస్ పునరుద్ధరణే ధ్యేయం

- సిరిసిల్లలో ఘనంగా జనజాగరణ యాత్ర
- సీపీఎస్ లోపాలతో ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తు అంధకారం
- సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ




**ప్రజానావ, సిరిసిల్ల :** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) వల్ల ఉద్యోగులు, గత 22 ఏళ్లలో 2.6 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయులు సామాజిక అభద్రతలోనవుతున్నారని సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్యపరుస్తూ, సిపిఎస్ రద్దు మరియు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం చేపట్టిన జనజాగరణ యాత్ర 17వ రోజున 33 జిల్లాల్లోని 119 శాసనసభ నియోజకవర్గాలను చుడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుంది. సోమవారం సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయం ముందర రగుడు చౌరస్తాకు చేరుకుంది. ఈ సందర్భంగా టీఎస్ సీపీఎస్ఈయు జిల్లా అధ్యక్షుడు రేగుల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. యాత్రకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గడ్డం వెంకటేష్, మహాదేవ్, చంద్రకాంత్ లకు జిల్లా అధ్యక్షులు సంజీవ్ కుమార్, రమేష్ కుమార్, మహిళా కన్వీనర్ ప్రత్యూష రెడ్డి, అనిత, కవిత మహిళ నాయకులు హారతితో ఘన స్వాగతం పలికారు. పి.ఆర్.టి.యూ ఎడ్ల కిషన్, టిపిటిఎఫ్ దుమాల రమానాథ్ రెడ్డి, ఎస్టియు సదానంద సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కార్నర్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ దాదాపు 5,000 మందికి పైగా సిపిఎస్ ఉద్యోగులు రిటైర్ కాగా, ఏ ఒక్కరికీ నెలకు కనీసం రూ. 5,000 పెన్షన్ కూడా అందడం లేదు. రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ హామీ లేకపోవడం ఈ విధానం యొక్క అతిపెద్ద లోపమన్నారు. అలాగే ప్రతినెల ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి జమ అయ్యే దాదాపు రూ. 200 కోట్లకు పైగా సొమ్మును రిస్క్‌తో కూడుకున్న షేర్ మార్కెట్‌కు తరలిస్తురన్నారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ యుద్ధం, మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల ప్రాన్ ఖాతాల్లోని దాదాపు రూ. 1,800 కోట్లు ఆవిరైయ్యాయని, ఉద్యోగుల జీవితకాల కష్టార్జితం మార్కెట్ పాలవడం దారుణన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఉద్యమించి ఆగస్టు 23న చేపట్టిన చలో హైదరాబాద్ సభను దిగ్విజయం చేయాలని పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సభ పెన్షన్ హక్కు సాధనకు పునాది కావాలని ఆకాంక్షించారు. అనంతరం టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ కుమార్, సభ్యులు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యూ ఎడ్మ కిషన్, రమనాథ్ రెడ్డి,సదానంద్, ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీలో జాప్యం వద్దు

- యాక్షన్ ప్యాడీ బకాయిలను గడువులోగా చెల్లించాలి
- రైస్ మిల్లులకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించి పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం

**ప్రజానావ, రాజన్న సిరిసిల్ల:** జిల్లాలో సీఎంఆర్ డెలివరీ, యాక్షన్ ప్యాడీ బకాయిల చెల్లింపు, గత సీజన్ల సీఎంఆర్ సరఫరా పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బాయిల్, రా రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, బాయిల్, రా రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎఫ్‌సీఐ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లుకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించి వాటి అమలుపై నిరంతరం సమీక్ష చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనలో వెనుకబడిన రైస్ మిల్లులను గుర్తించి ఆయా నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని సూచించారు. యాక్షన్ ప్యాడీ బకాయిలను నిర్దేశిత గడువులోగా తప్పనిసరిగా చెల్లించాలని, గత సీజన్ల సీఎంఆర్ డెలివరీలో ఎలాంటి జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించి సీఎంఆర్ సరఫరాను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎఫ్‌సీఐ డీఎం రవి ప్రకాశ్, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అప్పగించాలి

- పరిశుభ్ర గ్రామాల నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అవసరం: కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజానావ, రాజన్న సిరిసిల్ల:** చెత్తను మూలం వద్దే నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామపంచాయతీ వాహనాలకు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)లో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్–2026 అమలులో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన నాలుగు రకాల చెత్త డబ్బాలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. తడి చెత్త కోసం ఆకుపచ్చ రంగు డబ్బా, పొడి చెత్త కోసం నీలం రంగు డబ్బా, శానిటరీ వ్యర్థాల కోసం ఎరుపు రంగు డబ్బా, హానికరమైన ప్రత్యేక వ్యర్థాల కోసం నలుపు రంగు డబ్బాను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించేలా వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెత్త వర్గీకరణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించిన కలెక్టర్, ప్రతి కుటుంబం ఇంటి వద్దే చెత్తను వేర్వేరుగా విభజించి గ్రామపంచాయతీ వాహనాలకు అందించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్–2026ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చెత్తను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# ఎన్నికల ముందు బీజేపీకి కొత్త తలనొప్పి

- పంజాబ్‌లో మళ్లీ రైతుల ఆందోళన




**చండీఘడ్ :** పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల ప్రధాన నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర పర్యటనతో అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అంశాలను తెరపైకి తీసుకువచ్చి, నూతన రాజకీయ ఒరవడిని సృష్టించాలని భావించిన బీజేపీకి.. ప్రస్తుతం ఇలా రైతులు ఆందోళనకు దిగడం సవాల్‌గా మారింది. భారత్–అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు మరోసారి శంభు సరిహద్దు వద్ద గుమిగూడారు. వారిని ఢిల్లీ వైపు వెళ్లనీయకుండా హరియాణా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడి పరిస్థితులు 2020–21 వ్యవసాయ చట్టాల ఉద్యమం, 2024 అన్నదాతల ఆందోళనలను గుర్తుచేస్తున్నాయి. ఇరుదేశాల మధ్య ఈ ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే.. అమెరికా నుంచి భారీ సబ్సిడీలతో వచ్చే వ్యవసాయ, పాల ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి ప్రవేశించే అవకాశముందని రైతు సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. ఫలితంగా.. దేశంలో రైతు ఉత్పత్తులకు ధరలు తగ్గి ఆదాయం దెబ్బతింటుందని వారు వాపోతున్నారు. మరోవైపు.. ఒప్పందం పూర్తయ్యే వరకు వేచి చూడాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఆ తర్వాత రైతుల ప్రయోజనాలను కాపాడుకునే అవకాశం ఉండదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. ఈ అంశంపై పంజాబ్ బీజేపీ అధ్యక్షుడు వల్ సింగ్ ధిల్లాన్ స్పందిస్తూ.. ఇప్పటివరకు ఎలాంటి తుది ఒప్పందం కుదరలేదని, రైతులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. అన్నదాతలు, పశుపోషకుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని ప్రధాని మోదీ డా హామీ ఇచ్చారన్నారు. అయితే.. ఈ ప్రతిపాదిత ఒప్పందాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. ఈ డీల్ ద్వారా వ్యవసాయం, పాల పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోపిస్తోంది. ఆప్ ఆద్మీ పార్టీ డా ఈ డీల్‌ను రైతులపై 'అతిపెద్ద ద్రోహం'గా అభివర్ణిస్తూ.. ముసాయిదా ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తోంది. అటు.. శిరోమణి అకాలీదళ్ కూడా ఈ ఉద్యమానికి మద్దతు తెలిపింది. పంజాబ్‌లో రైతులు మరోసారి ఇలా ఉద్యమ బాటపట్టడంతో ఎన్నికల వేళ అన్నదాతల సమస్యలే ప్రధాన చర్చాంశంగా మారే అవకాశం కనిపిస్తోంది. 2020లోనూ ఇదే తరహాలో సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టిన రైతులు.. మరలా ఇప్పుడు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందానికి ప్రతిలంగా ఆందోళనలకు దిగడం విశేషం. ఇదిలాగే తీవ్రరూపం దాల్చితే విదేశీ వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశంలో జరిగే తొలి భారీ రైతు ఉద్యమం కానుంది.

# విక్రమ్ - 1లో అంతరిక్షానికి వజ్ర కమలం

- స్కైరూట్ రాకెట్‌లో మెరిసిన కాస్మోస్ బ్లూమ్ ఆభరణం
- సూరత్‌లో తయారైన ల్యాబ్‌గ్రోన్ వజ్రాలు
- బెంగళూరు సంస్థ వినూత్న రూపకల్పన
- భారతీయ సంస్కృతికి ప్రతీకగా కమలం ఆకారంలో ప్రత్యేక డిజైన్




**సూరత్:** భారత అంతరిక్ష రంగంలో మరో వినూత్న అధ్యాయం ఆవిష్కృతమైంది. బెంగళూరుకు చెందిన కాస్మోస్ డైమండ్స్ రూపొందించిన కాస్మోస్ బ్లూమ్ అనే కమలం ఆకారంలోని ల్యాబ్‌గ్రోన్ వజ్రాల ఆభరణం స్కైరూట్ ఏరోస్పేస్ విక్రమ్–1 ఆర్బిటల్ రాకెట్‌తో అంతరిక్షంలోకి చేరింది. భారతీయ సంస్కృతి, సాంకేతిక నైపుణ్యం, ఆధునిక ఆభరణాల రూపకల్పనకు ప్రతీకగా రూపొందించిన ఈ ప్రత్యేక ఆభరణం భూమి దిగువ కక్ష్యలో భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటింది. స్కైరూట్ ఏరోస్పేస్ మిషన్ ఆగమన్‌లో భాగంగా అభివృద్ధి చేసిన విక్రమ్–1 రాకెట్ ఈ నెల 18న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (ఎస్‌డీఎస్‌సీ–షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. భారత ప్రైవేట్ రంగం అభివృద్ధి చేసిన తొలి ఆర్బిటల్ రాకెట్‌గా విక్రమ్–1 ఇప్పటికే చరిత్ర సృష్టించగా, దానితో పాటు భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన ఈ వజ్ర కమలాన్ని కూడా అంతరిక్షంలోకి తీసుకెళ్లడం మరో విశిష్ట ఘట్టంగా నిలిచింది.

### 32ల్యాబ్‌గ్రోన్ వజ్రాలతో కళాఖండం

కాస్మోస్ బ్లూమ్‌ను 18 క్యారెట్ల బీఐఎస్ హాల్‌మార్క్ బంగారంతో చేతిపనిగా రూపొందించారు. ఇందులో 32 పియర్–కట్ ల్యాబ్‌గ్రోన్ వజ్రాలను కమలం రేకుల ఆకృతిలో పొదిగారు. మొత్తం వజ్రాల బరువు 16.95 క్యారెట్లు కాగా, వాటిని సూరత్‌లో తయారు చేశారు. ఈ ప్రత్యేక ఆభరణం విలువ సుమారు రూ.10 లక్షలుగా అంచనా. ఈ ప్రత్యేక నమూనాను రూపొందించేందుకు దాదాపు నాలుగు నెలలపాటు కృషి చేసినట్లు కాస్మోస్ డైమండ్స్ వ్యవస్థాపకురాలు, సీఈఓ సంజనా తెలిపారు. స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ పవన్ చంద్రనాతో జరిగిన చర్చల అనంతరం ఈ ఆలోచనకు రూపం దక్కిందని చెప్పారు. తొలుత నెమలి, పులి వంటి భారతీయ ప్రతీకలను పరిశీలించినప్పటికీ, ప్రతి కోణంలోనూ ఆకర్షణీయంగా కనిపించే కమలాన్ని తుది నమూనాగా ఎంపిక చేసినట్లు వివరించారు.

### సంస్కృతి – సాంకేతికతల సమ్మేళనం

కమలం భారతీయ సంస్కృతి, ప్రాచీన జ్ఞానం, ఆధ్యాత్మికతకు ప్రతీక అని, అందుకే దానినే అంతరిక్షానికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు సంజనా తెలిపారు. ఇది కేవలం ఒక వజ్రాన్ని అంతరిక్షంలోకి పంపడం మాత్రమే కాదని, భారతీయ ఆలోచన, డిజైన్ ప్రతిభ, సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నమని పేర్కొన్నారు. ఈ ఆభరణంలో ఉపయోగించిన ల్యాబ్‌గ్రోన్ వజ్రాలు సూరత్‌లో తయారైనప్పటికీ, మొత్తం రూపకల్పన, భావన, సమన్వయ బాధ్యతలను కాస్మోస్ డైమండ్స్ నిర్వహించినట్లు సంజనా తెలిపారు. ప్రాజెక్టులో పలువురు తయారీ భాగస్వాములు పాల్గొనడంతో విక్రమ్–1లో ఏ నమూనా కమలం ప్రయాణించిందో నిర్ధారించడం సాధ్యం కాదని చెప్పారు.

### మేడిన్ ఇండియా సత్తాకు నిదర్శనం

ప్రయోగశాలలో రూపొందిన భారతీయ ల్యాబ్ గ్రోన్ వజ్రాలు అంతరిక్షంలోకి చేరడం దేశ సాంకేతిక ప్రగతికి, తయారీ రంగ సామర్థ్యానికి నిదర్శనమని కాస్మోస్ డైమండ్స్ పేర్కొంది. అంతరిక్ష సాంకేతికత, ఆధునిక తయారీ, ఆభరణాల డిజైన్, కృత్రిమ మేధ వంటి రంగాల సమన్వయంతో భారత ఆవిష్కరణ శక్తిని ప్రపంచ వేదికపై చాటిచెప్పిన ప్రాజెక్టుగా కాస్మోస్ బ్లూమ్ నిలిచిందని సంస్థ వెల్లడించింది.

# ఆందోళనల నడుమే లోక్‌సభ వాయిదా

### పేపర్ లీకుల బిల్లుపై నేడు చర్చ

**న్యూఢిల్లీ :** విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. పేపర్ లీకులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్ట సవరణ బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వచ్చినా.. బిల్లుపై చర్చించడం సాధ్యం కాలేదు. ఓ వైపు విపక్షాల ఆందోళనలు కొనసాగుతుండగానే.. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సోమవారం ఉదయం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభమైన వెంటనే.. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభను అడ్డుకున్నారు. దీంతో మరోసారి స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 5 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత డా చర్చ చేపట్టకుండా విపక్షాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.పేపర్ లీక్ బిల్లు (సవరణ) చర్చకు రాకుండా విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. ఈ బిల్లుపై సభలో మంగళవారం చర్చించి.. అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు.

# ఇండియా పోస్ట్‌లో కీలక సంస్కరణలు

- ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధనలు అమలు
- 24, 48 స్పీడ్‌పోస్ట్ సేవలకు ప్రత్యేక టారిఫ్‌లు
- బల్క్ వినియోగదారులకు కొత్త ధరలు
- లేఖలు, ప్రభుత్వ పత్రాలకు తక్కువ చార్జీలు
- ఇతర వస్తువులన్నీ పార్సిల్ కేటగిరీలోకి

**న్యూఢిల్లీ:** భారత తపాలా శాఖ (ఇండియా పోస్ట్) సేవల్లో పారదర్శకత, ఏకరీతి విధానాన్ని తీసుకురావడంలో భాగంగా డాక్యుమెంట్, పార్సిల్ విభాగాలకు తొలిసారిగా స్పష్టమైన నిర్వచనాన్ని ప్రకటించింది. లేఖలు, ముద్రిత పత్రాలు, పునర్విక్రయ విలువ లేని ఉచిత వస్తువులను 'డాక్యుమెంట్' కేటగిరీలో చేర్చగా, మిగిలిన అన్ని వస్తువులను 'పార్సిల్'గా పరిగణించనున్నట్లు వెల్లడించింది. అదే సమయంలో 24 స్పీడ్‌పోస్ట్, 48 స్పీడ్‌పోస్ట్ సేవలకు రిటైల్, బల్క్ వినియోగదారుల కోసం కొత్త టారిఫ్‌లను కూడా నోటిఫై చేసింది. ఈ నిబంధనలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా సంస్థలు పంపే వెల్‌కమ్ కిట్లు, లేఖలు, పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లు, బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, డెబిట్, క్రెడిట్ కార్డులు, ఇతర ప్లాస్టిక్ కార్డులు డాక్యుమెంట్ కేటగిరీలోకి వస్తాయని తపాలా శాఖ పేర్కొంది. అలాగే పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ప్రభుత్వ పత్రాలతో పాటు 500 గ్రాముల లోపు బరువున్న రాఖీ కవర్లు, శుభాకాంక్షల కార్డులు, బహుమతి కవర్లు (వాణిజ్య వస్తువులు మినహా) కూడా డాక్యుమెంట్‌గానే పరిగణించబడతాయి.

### ఇతర వస్తువులన్నీ పార్సిల్

డాక్యుమెంట్ కేటగిరీలో పేర్కొన్న వాటిని మినహాయించి మిగిలిన అన్ని వస్తువులు పార్సిల్ కేటగిరీలోకి వస్తాయని ఇండియా పోస్ట్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో వస్తువుల వర్గీకరణపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడనుందని అధికారులు భావిస్తున్నారు. 24 స్పీడ్‌పోస్ట్ సేవ ద్వారా 24 గంటల్లో, 48 స్పీడ్‌పోస్ట్ సేవ ద్వారా 48 గంటల్లో డెలివరీ అందించనున్నట్లు తపాలా శాఖ వెల్లడించింది. ప్రస్తుతం ఈ రెండు సేవలు ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. రిటైల్ వినియోగదారులకు ప్రస్తుతం అమల్లో ఉన్న చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. అయితే ఒప్పంద ప్రాతిపదికన భారీ స్థాయిలో బుకింగ్ చేసే బల్క్ వినియోగదారుల కోసం ప్రత్యేక టారిఫ్‌లను ప్రకటించింది.

### బరువును బట్టి చార్జీలు

24 స్పీడ్‌పోస్ట్ సేవలో రిటైల్ వినియోగదారులకు బరువు, గమ్యస్థానాన్ని బట్టి ఒక్కో వస్తువుకు రూ.38 నుంచి రూ.186 వరకు (జీఎస్‌టీ అదనం) చార్జీ ఉంటుంది. 50 గ్రాములలోపు డాక్యుమెంట్‌ను స్థానికంగా పంపితే రూ.38, దేశంలోని ఇతర ప్రాంతాలకు పంపితే రూ.94 చెల్లించాల్సి ఉంటుంది. 51 నుంచి 250 గ్రాముల బరువున్న డాక్యుమెంట్‌కు రూ.118 నుంచి రూ.154 వరకు, 251 నుంచి 500 గ్రాముల బరువున్న వాటికి రూ.140 నుంచి రూ.186 వరకు చార్జీలు ఉంటాయి. బల్క్ వినియోగదారులకు 24 స్పీడ్‌పోస్ట్ సేవకు రూ.38 నుంచి రూ.100 వరకు, 48 స్పీడ్‌పోస్ట్ సేవకు రూ.48 నుంచి రూ.72 వరకు చార్జీలు నిర్ణయించారు. రిటైల్ వినియోగదారులకు 48 స్పీడ్‌పోస్ట్ సేవలో బరువు, గమ్యస్థానాన్ని బట్టి రూ.61 నుంచి రూ.121 వరకు చెల్లించాల్సి ఉంటుందని తపాలా శాఖ వెల్లడించింది.

# ఐజీఎంకు రూ.300 కోట్ల ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడి

- డిజిటల్ గోల్డ్ ఎకోసిస్టమ్ విస్తరణకు భారీ నిధుల సమీకరణ
- టెక్నాలజీ అభివృద్ధి, ఉత్పత్తుల వాణిజ్యీకరణ, వ్యూహాత్మక భాగస్వామ్యాలపై దృష్టి

**న్యూఢిల్లీ:** దేశీయ బంగారం రంగంలో డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించిన ఇండియా గోల్డ్ మెటావర్స్ (ఐజీఎం) ప్రైవేట్ ఈక్విటీ ప్లేస్‌మెంట్ ద్వారా సుమారు రూ.300 కోట్ల నిధులను సమీకరించింది. సంస్థ సాంకేతిక వేదికను మరింత బలోపేతం చేయడం, ఉత్పత్తుల వాణిజ్యీ కరణను వేగవంతం చేయడం, డిజిటల్ ఎకోసిస్టమ్‌ను విస్తరించడం లక్ష్యంగా ఈ పెట్టుబడులను వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ నిధుల సమీకరణ ప్రక్రియకు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ పాంటోమాత్ గ్రూప్ ఆర్థిక సలహాదారుగా వ్యవహరించింది. ఈ లావాదేవీలో సెకండరీ ప్లేస్‌మెంట్ కూడా భాగంగా జరిగింది. ప్రముఖ ఇన్వెస్టర్లు ఆశిష్ కచోలియా, జగదీష్ మాస్టర్ ఫ్యామిలీ ఆఫీస్, వారీ ఫ్యామిలీ ఆఫీస్, రవి షెత్ ఫ్యామిలీ ఆఫీస్, అనుజ్ షెత్ ఫ్యామిలీ ఆఫీస్ తదితరులు ఈ పెట్టుబడుల్లో భాగస్వాములయ్యారు. సమీకరించిన నిధులను టెక్నాలజీ అభివృద్ధి, కొత్త ఉత్పత్తుల వాణిజ్యీకరణ, డిజిటల్ ఎకోసిస్టమ్ విస్తరణ, వ్యూహాత్మక భాగస్వామ్యాల బలోపేతం, నియంత్రణ సంబంధిత కార్యక్రమాలు, నిపుణుల బృందం విస్తరణ వంటి కీలక రంగాలకు వినియోగిం చనున్నట్లు సంస్థ పేర్కొంది. ఈ పెట్టుబడులు సంస్థ అభివృద్ధి ప్రణాళికలకు కొత్త ఊపునిస్తాయని ఇండియా గోల్డ్ మెటావర్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ లామోన్ రుట్టెన్ తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు బంగారం విలువ గొలుసులోని అన్ని భాగస్వాములకు దీర్ఘకాలిక విలువను సృష్టించే మౌలిక వసతులను నిర్మించడంలో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. భారత బంగారం రంగానికి సమగ్ర డిజిటల్ మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో ఐజీఎం పనిచేస్తోంది. 63 మూన్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు జిగ్నేష్ షా మార్గదర్శకత్వంలో సంస్థ బ్లాక్‌చెయిన్, కృత్రిమ మేధ (ఏఐ), ఆర్థిక మార్కెట్ సాంకేతికతల సమన్వయంతో ఆధునిక డిజిటల్ గోల్డ్ ఎకోసిస్టమ్‌ను రూపొందిస్తోంది.

# కేంద్రం హామీలు బుట్టదాఖిలు

- కేసుల ఎత్తివేతపై కదలిక లేని ఉత్తర్వులు
- ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ ఆందోళనలు
- న్యాయసాయం కోసం సాక్షి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కాక్రోచ్ జనతాపార్టీ నేతల వెల్లడి



**న్యూఢిల్లీ :** నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై సులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన సులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవర విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన సులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ సుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని ంద్రానికి మరోసారి గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. రేపటిలోగా దేశవ్యాప్తంగా ఆందోళన కారులపై నమోదైన అన్ని సులు ఉపసంహరించు కోవాలని.. నిర్బంధంలో ఉన్న నిరసనకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, బీజేపీ పాలిత లేదా బీజేపీ ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు లేదా పోలీసు బలగాలు కొత్త సులు నమోదు చేయడదని సీజేపీ డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో మళ్లీ నిరసనలో ర్చుంటామని ంద్రానికి అల్టిమేటం జారీ చేసింది. సులు ఎత్తేస్తామనే హామీని లిఖితపూర్వకంగా తమకు బుధవారం లోగా ఇవ్వాలని సీజేపీ కోరింది. సోమవారం నాడు సీనియర్ సుప్రీం కోర్టు న్యాయవాది మరియు ఎస్పీ రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో, సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిన తర్వాత జూలై 25న ఆందోళనను విరమించుకున్నామని, అయితే ఆందోళన తగ్గుముఖం పట్టిన కొద్దీ విద్యార్థులను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకుంటారని తాము ముందే ఊహించామని తెలిపారు.

# విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

- ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ డిమాండ్



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, సులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇందుకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏ–47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏ–47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణిలే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గడంతో పాటు, విద్యార్థుల గొంతు అణచివేసేందుకు అన్ని మార్గాలను ఉపయోగిస్తోందని చెప్పుకొచ్చారు. దేశంలోని విద్యార్థులందరికీ ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులపై సులు పెట్టడం కాకుండా, వారిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, జులై 25న బిహార్ బంద్ సందర్భంగా సివాన్ జిల్లాలో పోలీసులు ఏ–47తో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.



# 24 ఏళ్ల తర్వాత తల్లి ఒడికి చేరిన కుమారుడు

- ఎస్ఐఆర్ సవరణతో హృద్యమైన కలయిక

**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఓ కుటుంబాన్ని 24 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కటి చేసింది. సోలాపూర్‌కు చెందిన నవనాథ్ ధోండిబా గైక్వాడ్ చిన్నతనంలో ఇంటిని విడిచి వెళ్లి బుల్ధానా జిల్లా మల్కాపూర్‌లో స్థిరపడ్డాడు. ఓటర్ల జాబితా పరిశీలనలో బీఎల్ఓలు అతని వివరాలను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే సుమారు 400 కిలోమీటర్లు ప్రయాణించి చేరుకున్న తల్లి, సోదరుడు, సోదరి నవనాథ్‌ను కలుసుకుని భావోద్వేగానికి గురయ్యారు. తల్లి తన కోడలికి మంగళసూత్రం బహుకరించి కుటుంబంతో కలిసి స్వగ్రామానికి రావాలని కోరగా, నవనాథ్ త్వరలో వస్తానని హామీ ఇచ్చాడు. ప్రభుత్వ సవరణ ప్రక్రియ ఓ తల్లి 24 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలికి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

# టొరంటోలో దారుణ ఘటన

### భారత సంతతి యువతిపై కాల్చివేత

**టొరంటో :** కెనడాలోని టొరంటో నగరంలో దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. 26 ఏళ్ల భారత సంతతికి చెందిన నవ్‌నీత్ కౌర్ అనే యువతిని ఓ వ్యక్తి దారుణంగా కాల్చి చంపాడు. ఇది ఒక పథకం ప్రకారం జరిగిన దాడి అని టొరంటో పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. శుక్రవారం ఉదయం 7:23 గంటల ప్రాంతంలో హంబర్‌వుడ్ బౌలేవర్డ్, రెక్స్‌డేల్ బౌలేవర్డ్ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రత్యక్షసాక్షి తెలిపిన వివరాల ప్రకారం.. నవ్‌నీత్ కౌర్ వీధిలో నడుచుకుంటూ వెళ్తుండగా, సదరు వ్యక్తి ఆమెను అనుసరించాడు. అతడు ఏదో మాట్లాడటంతో నవ్‌నీత్ వెనక్కి తిరిగి చూసింది. వారిద్దరి మధ్య స్వల్ప సంభాషణ జరిగింది. ఎలాంటి గొడవ లేదా వివాదం జరిగిన సూచనలు కనిపించకుండానే, అతడు వెంటనే తుపాకీ తీసి ఆమెపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన నవ్‌నీత్‌కు అత్యవసర వైద్య సాయం అందించినప్పటికీ, ఆమె అక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన టొరంటో పోలీసులు, నిందితుడిని పట్టుకోవడానికి డ్రోన్లు, ప్రత్యేక డాగ్ స్క్వాడ్ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం నాటికి ఈ హత్య సులో నిందితుడైన 37 ఏళ్ల శరంజిత్ సింగ్ అనే వ్యక్తిని బ్రాంప్టన్ వద్ద అరెస్టు చేసినట్లు పోలీసులు ప్రకటించారు. నిందితుడిపై ముందస్తు ప్రణాళికతో చేసిన హత్య),కోర్టు నిబంధనలను ఉల్లంఘించినట్లు సులు నమోదు చేశారు. హత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సుపై పోలీసుల హోమిసైడ్ టీవ్ విచారణ జరుపుతోంది.

# చెవిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

- దొడ్డా బెయిల్ రద్దు పిటిషన్ తిరస్కరణ

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చుక్క ఎదురైంది. ఏపీ లిక్కర్ స్కాంలో నిందితుడు దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను కొట్టివేయా లంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. సోమవారం ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్‌లో పలు సందేహాలను చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏమైనా సందేహా లుంటే సరైన సమయంలో తమ అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించవచ్చని వైసీపీ నేతకు ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ను అప్రూవర్‌గా మార్చి.. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఈ సులో ఇరికించాలని చూస్తున్నారంటూ ఆ పిటిషన్‌లో వైసీపీ నేత చెవిరెడ్డి ఆరోపించారు. దొడ్డా వెంకట సత్యప్ర సాద్‌కు ఇచ్చిన ముందస్తు బెయిల్ కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం సులో దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ల ను అప్రూవర్‌లుగా మార్చి.. తద్వారా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ని ఇరికించేందుకు టమి ప్రభుత్వంతోపాటు ఈ సు విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) కుట్ర పన్నుతున్నాయని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే.

# భారత్‌కు పతకాల పంట

## కామన్వెల్త్‌లో అదరగొడుతున్న క్రీడాకారులు

- వెయిట్‌లిఫ్టింగ్‌లో జ్ఞానేశ్వరి రజతం.. బింద్యారాణికి కాంస్యం
- లాంగ్‌జంప్ ఫైనల్‌కు శ్రీశంకర్, లోకేశ్.. బాక్సింగ్‌లో క్వార్టర్స్‌కు సచిన్, అంకుష్







**గ్లాస్గో:** కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు పతకాల వేటను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. వెయిట్‌లిఫ్టింగ్ లో జ్ఞానేశ్వరి యాదవ్ రజత పతకాన్ని గెలుచుకోగా, బింద్యారాణి దేవి కాంస్య పతకాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో భారత్ వెయిట్‌లిఫ్టింగ్‌లో తన పతకాల సంఖ్యను మరింత పెంచుకుంది. మరోవైపు అథ్లెటిక్స్‌లో లాంగ్‌జంప్ ఫైనల్‌కు ఎం. శ్రీశంకర్, లోకేశ్ సత్యనాథన్‌లు అర్హత సాధించగా, బాక్సింగ్‌లో సచిన్ సివాచ్, అంకుష్‌లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరి పతకాల ఆశలను సజీవంగా ఉంచారు. ఈతలో సాజన్ ప్రకాశ్‌తో పాటు ఆర్యన్ నెహ్రా, పారా స్విమ్మర్ స్వాతిక్ పటేల్‌లు కూడా ఫైనల్స్‌కు చేరడంతో భారత్‌కు మరోసారి పతకాల అవకాశాలు కనిపిస్తున్నాయి. మహిళల 53 కేజీల వెయిట్‌లిఫ్టింగ్‌లో జ్ఞానేశ్వరి యాదవ్ మొత్తం 199 కేజీలు (88+111) ఎత్తి రజత పతకాన్ని సొంతం చేసుకుంది. నైజీరియాకు చెందిన ఒనోమే ఒమోలోలా డిడిహ్ 206 కేజీలతో స్వర్ణం సాధిస్తూ కామన్వెల్త్, కామన్వెల్త్ గేమ్స్ రికార్డులను బద్దలు కొట్టింది. క్లీన్ అండ్ జర్క్‌లో జ్ఞానేశ్వరి కొద్దిసేపు గేమ్స్ రికార్డును నెలకొల్పినా, ప్రత్యర్థి వెంటనే దానిని అధిగమించింది. మహిళల 58 కేజీల విభాగంలో బింద్యారాణి దేవి మొత్తం 199 కేజీలు (87+112) ఎత్తి కాంస్య పతకాన్ని అందుకుంది. క్లీన్ అండ్ జర్క్‌లో రెండు ప్రయత్నాలు విఫలమవడంతో స్వర్ణ పతక అవకాశాన్ని కోల్పోయింది. ఈ విభాగంలో నైజీరియాకు చెందిన రఫియాతు ఫొలాషాదే లావల్ రికార్డు ప్రదర్శనతో బంగారు పతకాన్ని దక్కించుకుంది. పురుషుల లాంగ్‌జంప్‌లో ఎం. శ్రీశంకర్ తొలి ప్రయత్నంలోనే 8.01 మీటర్లు దూకి నేరుగా ఫైనల్‌కు చేరాడు. లోకేశ్ సత్యనాథన్ 7.77 మీటర్ల ఉత్తమ జంప్‌తో టాప్–12లో నిలిచి ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకున్నాడు.

### భళా బాక్సర్లు

బాక్సింగ్‌లో మాజీ ప్రపంచ యువజేత సచిన్ సివాచ్ పురుషుల 60 కేజీల విభాగంలో ఇంగ్లాండ్‌కు చెందిన విలియం హ్యాయిట్‌పై 4–1తో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు. 80 కేజీల విభాగంలో అంకుష్ 5–0 తేడాతో ఆంటిగ్వా అండ్ బార్బుడాకు చెందిన జాన్ జలాన్‌ను ఓడించి చివరి ఎనిమిది మందిలో స్థానం సంపాదించాడు. స్విమ్మింగ్‌లో రెండుసార్లు ఒలింపియన్ సాజన్ ప్రకాశ్ పురుషుల 200 మీటర్ల బటర్‌ఫ్లైలో 1:58.59 నిమిషాల టైమ్‌తో ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఆర్యన్ నెహ్రా (800 మీటర్ల ఫ్రీస్టైల్), పారా స్విమ్మర్ స్వాతిక్ పటేల్ (100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఎస్‌బీ9) కూడా ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. అయితే పురుషుల 100 మీటర్ల హీట్స్‌లో జాతీయ రికార్డు హోల్డర్ గురిందర్‌వీర్ సింగ్‌కు నిరాశ ఎదురైంది. తన హీట్‌లో రెండో స్థానంలో నిలిచినా, మొత్తం ర్యాంకింగ్స్‌లో 28వ స్థానంతో సెమీఫైనల్‌కు అర్హత సాధించలేకపోయాడు.



# ఈషా గోల్డ్ షాట్

- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్‌లో స్వర్ణ పతకం
- కాంస్యం సాధించిన మను భాకర్

**హాంగ్‌జౌ:** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ (రైఫిల్, పిస్టల్, షాట్‌గన్)లో భారత షూటర్లు మరోసారి మెరిశారు. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన ఈషా సింగ్ స్వర్ణ పతకం గెలుచుకోగా, ఒలింపిక్ పతక విజేత మను భాకర్ కాంస్యంతో నిలిచింది. దీంతో ఈ విభాగంలో భారత్‌కు డబుల్ పోడియం లభించింది. ఫైనల్లో 21 ఏళ్ల ఈషా సింగ్ 40 హిట్స్‌తో అద్భుత ప్రదర్శన చేసి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మను భాకర్ షూట్‌ఆఫ్‌లో విజయం సాధించి 28 హిట్స్‌తో మూడో స్థానంలో నిలిచింది. అంతకుముందు క్వాలిఫికేషన్‌లో మను 586–20ఎక్స్ స్కోరుతో తొలి స్థానంలో, ఈషా 585–18ఎక్స్‌తో రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరారు. విజయం అనంతరం ఈషా మాట్లాడుతూ, గత విజయాల కారణంగా ఒత్తిడి ఉన్నప్పటికీ దానిని అధిగమించి మరోసారి స్వర్ణం సాధించడం ఆనందంగా ఉందని తెలిపింది. మను భాకర్ ఈ పతకం ప్రపంచ చాంపియన్‌షిప్, ఆసియా క్రీడల వంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలకు మరింత ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని పేర్కొంది. భారత షూటర్ల విజయంపై కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అభినందనలు తెలిపారు.

# మిక్స్‌డ్ డబుల్స్‌లో మహా సంగ్రామం

- యూఎస్ ఓపెన్‌లో సందడి చేయనున్న టెన్నిస్ దిగ్గజాలు
- సబలెంకా–జొకోవిచ్, స్వియాటెక్–రూడ్ సహా బరిలో 16 జట్లు

**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ చాంపియన్‌షిప్ ఈసారి ప్రపంచ టెన్నిస్ అభిమానులకు కనువిందు చేయనుంది. ప్రపంచ నంబర్–1 అరినా సబలెంకా–నొవాక్ జొకోవిచ్ జోడీతో పాటు పలువురు అగ్రశ్రేణి ఆటగాళ్లు బరిలోకి దిగుతుండటంతో టోర్నీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అమెరికా టెన్నిస్ అసోసియేషన్ (యూఎస్‌టీఏ) ప్రకటించిన తొలి జాబితాలో మొత్తం 16జట్లు చోటు దక్కించుకున్నాయి. సబలెంకా–జొకోవిచ్‌తో పాటు 2025 రన్నరప్ జోడీ ఇగా స్వియాటెక్–కాస్పర్ రూడ్, ఎలెనా రైబకినా–టేలర్ ఫ్రిట్జ్, నవోమీ ఒసాకా–కేయి నిషికోరి, జెస్సికా పెగులా–జాక్ డ్రేపర్ వంటి స్టార్ జోడీలు కూడా టైటిల్ వేటలో నిలవనున్నాయి. గత ఏడాది నుంచి మిక్స్‌డ్ డబుల్స్ ఫార్మాట్‌లో మార్పులు చేసి విజేతలకు 10 లక్షల డాలర్ల భారీ ప్రైజ్‌మనీ ప్రకటించడంతో సింగిల్స్ స్టార్ ఆటగాళ్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది.ప్రధాన డ్రా మ్యాచ్‌లు ఆగస్టు 25, 26 తేదీల్లో నిర్వహించనున్నారు. ఆగస్టు 17 నాటికి అత్యుత్తమ సింగిల్స్ ర్యాంకింగ్స్ కలిగిన ఆరు జట్లు నేరుగా ప్రధాన డ్రాలోకి ప్రవేశిస్తాయి. మరో ఎనిమిది జట్లకు వైల్డ్‌కార్డులు కేటాయించగా, రెండు జట్లు క్వాలిఫయింగ్ టోర్నీ ద్వారా అర్హత సాధిస్తాయి.



# గ్రీవ్స్ మాయాజాలం

- పరుగులేమీ ఇవ్వకుండానే 4వికెట్లు తీసిన విండీస్ పేసర్
- తొలి టెస్టులో వెనుకబడ్డ పాకిస్థాన్

**తరౌబా:** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పాకిస్థాన్ బ్యాటింగ్ ఒక్కసారిగా కుప్పకూలింది. మూడో రోజు తొలి సెషన్‌లో వెస్టిండీస్ పేసర్ జస్టిన్ గ్రీవ్స్ అద్భుత బౌలింగ్‌తో సున్నా పరుగులిచ్చి వరుసగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. దీంతో పాకిస్థాన్ లంచ్ సమయానికి 8 వికెట్ల నష్టానికి 267 పరుగులు మాత్రమే చేసి, ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ స్కోరుకు 44 పరుగులు వెనుకబడి ఉంది. ఓవర్‌నైట్ స్కోరు 199/3తో ఆట ప్రారంభించిన పాకిస్థాన్‌కు షాన్ మసూద్, సల్మాన్ ఆఘా మరో 45 పరుగులు జోడించారు. అయితే షమార్ జోసెఫ్ బౌలింగ్‌లో ఆఘా (20) ఔటవడంతో వికెట్ల పతనం మొదలైంది. ఆ తర్వాత గ్రీవ్స్ విజృంభించాడు. 109 పరుగులతో చక్కటి ఇన్నింగ్స్ ఆడిన మసూద్‌ను బౌల్డ్ చేసిన గ్రీవ్స్, వెంటనే ఆమిర్ జమాల్, అలీ ఉస్మాన్‌లను వరుసగా పెవిలియన్‌కు పంపాడు. చివర్లో మహ్మద్ రిజ్వాన్ (12)ను క్యాచ్ అవుట్ చేయించి సెషన్‌ను ముగించాడు. గ్రీవ్స్ లంచ్ సమయానికి 27 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కెప్టెన్సీ కోల్పోయిన తర్వాత తొలి టెస్టు ఆడుతున్న షాన్ మసూద్ 163 బంతుల్లో 12 ఫోర్ల సాయంతో శతకం నమోదు చేసినా, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో పాక్ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే.

# అక్టోబర్ 16 నుంచి ఇండియన్ ఫుట్‌బాల్ లీగ్

- 2026–27 సీజన్ షెడ్యూల్‌కు ఏఐఎఫ్ఎఫ్ గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఫుట్‌బాల్ లీగ్ (ఐఎఫ్ఎల్) 2026–27 సీజన్‌ను అక్టోబర్ 16 నుంచి ప్రారంభించాలని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) నిర్ణయించింది. స్థానిక ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతి జట్టు తుది జట్టులో గరిష్ఠంగా ముగ్గురు విదేశీ ఆటగాళ్లను మాత్రమే బరిలోకి దించేందుకు అనుమతించనుంది. సోమవారం ఢిల్లీలోని ఫుట్‌బాల్ హౌస్‌లో జరిగిన ఐఎఫ్ఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. లీగ్‌లో పాల్గొనే 11 క్లబ్‌లలో 10 క్లబ్‌ల ప్రతినిధులు సమావేశానికి హాజరుకాగా, మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ మాత్రమే గైర్హాజరైంది. యువ ఆటగాళ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అన్ని క్లబ్‌లు ఏఐఎఫ్ఎఫ్ అకాడమీ అక్రిడిటేషన్ కార్యక్రమంలో చేరేందుకు అంగీకరించాయి. 2027–28 సీజన్‌కు ముందు కనీసం రెండు స్టార్ గుర్తింపు, 2030 నాటికి మూడు స్టార్ అక్రిడిటేషన్ సాధించేలా తమ అకాడమీలను అభివృద్ధి చేయాలని నిర్ణయించాయి. సమావేశంలో గత సీజన్ ప్రసార వీక్షణ, వ్యయాలు, రానున్న సీజన్ కార్యాచరణ, బడ్జెట్‌లపై కూడా సమీక్ష నిర్వహించారు. 2025–26 సీజన్‌ను కుదించినప్పటికీ 1.756 కోట్ల మంది ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించినట్లు ఏఐఎఫ్ఎఫ్ వెల్లడించింది.

## Business
## బిజినెస్

# ఎయిరిండియా పునర్నిర్మాణం

- పదేళ్లలో పూర్తిగా రూపాంతరం చెందనున్న విమానయాన సంస్థ
- ప్రపంచ స్థాయి ఎయిర్‌లైన్‌గా తీర్చిదిద్దేందుకు భారీ ప్రణాళికలు
- దశలవారీగా విమానాల ఆధునీకరణ, సేవల మెరుగుదల
- టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్

**న్యూఢిల్లీ:** ఎయిరిండియాను ప్రపంచ స్థాయి విమానయాన సంస్థగా తీర్చిదిద్దేందుకు టాటా గ్రూప్ రూపొందించిన రూపాంతర ప్రణాళికను దశలవారీగా అమలు చేస్తున్నట్లు టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి ఐదు నుంచి పదేళ్లు పట్టవచ్చని, ఇప్పటికే సంస్థలో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టాటా సన్స్ వార్షిక నివేదికలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా విడిభాగాల సరఫరాలో అంతరాయాలు, పాత వ్యవస్థల ప్రక్షాళన, విమానాల ఆధునీకరణ, సంస్థాగత సంస్కృతిలో మార్పులు, నైపుణ్యం కలిగిన సిబ్బంది తయారీ వంటి కారణాలతో ఈ రూపాంతరం దీర్ఘకాలిక ప్రక్రియగా మారిందన్నారు. అయినప్పటికీ సేవల నాణ్యత, నిర్వహణ, ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇప్పటికే మంచి పురోగతి సాధించామని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో గగనతల పరిమితులు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇంధన ధరల పెరుగుదల, విదేశీ మారకపు విలువల్లో హెచ్చుతగ్గులు, అలాగే ఏఐ–171 విమాన ప్రమాదం వంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సంస్థ సిబ్బంది సమర్థంగా పరిస్థితులను ఎదుర్కొన్నారని చంద్రశేఖరన్ కొనియాడారు.

### పెరిగిన ఎన్‌పీఎస్

దేశీయ మార్గాల్లో నడిచే న్యారో–బాడీ విమానాల ఆధునీకరణ పూర్తికాగా, అంతర్జాతీయ సర్వీసుల్లో వినియోగించే వైడ్–బాడీ విమానాల పునరుద్ధరణ 2027–28 ఆర్థిక సంవత్సరం చివరినాటికి పూర్తవుతుందని తెలిపారు. ప్రయాణికుల సంతృప్తిని సూచించే నెట్ ప్రమోటర్ స్కోర్ (ఎన్‌పీఎస్) 2022–23లో మైనస్ 35 నుంచి 2026 జూన్ నాటికి ప్లస్ 42కు పెరగడం సేవల మెరుగుదలకు నిదర్శనమన్నారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి ఎయిరిండియాను ప్రపంచంలోనే అత్యుత్తమ జాతీయ విమానయాన సంస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. విమానయానం, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు సృష్టించడంతో పాటు భారత్‌ను గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా నిలబెట్టే దిశగా సంస్థ రూపాంతర కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.





# కోలిండియాకు రూ.8,852 కోట్ల లాభం

- తొలి త్రైమాసికంలో 0.6 శాతం వృద్ధి
- షేరుకు రూ.5.50 మధ్యంతర డివిడెండ్ ప్రకటన

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బొగ్గు దిగ్గజం కోలిండియా లిమిటెడ్ (సీఐఎల్) 2026–27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.8,852.11 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 0.6 శాతం అధికం. కంపెనీ ఆదాయం 8 శాతం పెరిగి రూ.46,254.80 కోట్లకు చేరగా, మొత్తం వ్యయాలు కూడా రూ.36,816.23 కోట్లకు పెరిగాయి. కంపెనీ బోర్డు 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుపై రూ.5.50 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. తొలి త్రైమాసికంలో బొగ్గు ఉత్పత్తి 169.63 మిలియన్ టన్నులకు తగ్గినా, ఆఫ్‌టేక్ (విక్రయాలు) 197.86 మిలియన్ టన్నులకు పెరిగింది. జూన్ చివరి నాటికి కంపెనీ వద్ద 101.35 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. అలాగే, తన అనుబంధ పునరుత్పాదక ఇంధన సంస్థ సీఐఎల్ రాజస్థాన్ అక్షయ్ ఉర్జా లిమిటెడ్ రైట్స్ ఇష్యూలో రూ.22.20 లక్షల పెట్టుబడికి కోలిండియా బోర్డు ఆమోదం తెలిపింది. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 80 శాతానికి పైగా వాటా కలిగిన కోలిండియా దేశ ఇంధన భద్రతలో కీలకపాత్ర పోషిస్తోంది.

# ఆర్‌బీఐ నిబంధనల ఉల్లంఘన

- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో క్రమశిక్షణ చర్యలు
- ముగ్గురు సీనియర్ అధికారులకు రూ.లక్ష చొప్పున జరిమానా




**న్యూఢిల్లీ:** ఆర్‌బీఐ మార్గదర్శకాల అమలులో వ్యత్యాసం చోటుచేసుకున్న నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తన ముగ్గురు సీనియర్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. మహారాష్ట్ర స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఆర్‌డీసీ) డిపాజిట్ల వ్యవహారంపై ప్రత్యేక క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఎండీ, సీఈఓ శశిధర్ జగదీశన్, సీఎఫ్ఓ శ్రీనివాసన్ వైద్యనాథన్, గ్రూప్ హెడ్ (రిటైల్ అసెట్స్) అరవింద్ వోహ్రాలకు రూ.లక్ష చొప్పున జరిమానా విధించినట్లు వెల్లడించింది. 2017 నుంచి 2021 మధ్య ఎంఎస్ఆర్‌డీసీ నుంచి భారీ డిపాజిట్లు సమీకరించేందుకు మార్కెటింగ్ వ్యయాల కింద సుమారు రూ.45 కోట్లు చెల్లించిన వ్యవహారాన్ని స్వతంత్ర డైరెక్టర్ల ప్రత్యేక కమిటీ పరిశీలించింది. కమిటీ సిఫారసుల మేరకు జూలై 23న జరిగిన బోర్డు సమావేశంలో చర్యలకు ఆమోదం తెలిపినట్లు బ్యాంకు వెల్లడించింది.

# ఐదు రోజుల నష్టాలకు బ్రేక్

- బలంగా పుంజుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు
- చమురు ధరలు తగ్గడంతో ఇన్వెస్టర్లలో జోష్
- సెన్సెక్స్ 776 పాయింట్లు, నిఫ్టీ 228 పాయింట్లు లాభం




**ముంబై:** వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్ల పాటు నష్టాల్లో కొనసాగిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం బలంగా పుంజుకున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పడిపోవడం ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపింది. దీంతో విస్తృత స్థాయిలో కొనుగోళ్లు జరగడంతో ప్రధాన సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 776.01 పాయింట్లు (1.02 శాతం) లాభపడి 76,835.78 వద్ద ముగిసింది. ట్రేడింగ్ మధ్యలో 841 పాయింట్లకు పైగా ఎగబాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 228.50 పాయింట్లు (0.96 శాతం) పెరిగి 23,995.95 వద్ద స్థిరపడింది. దీంతో గత ఐదు రోజులుగా కొనసాగిన పతనానికి తెరపడింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 9.40 శాతం పడిపోయి 87.64 డాలర్లకు చేరడం మార్కెట్‌కు ప్రధాన ఊతమిచ్చింది. ఇంధన ధరల తగ్గుదలతో దిగుమతి వ్యయం, ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గుతాయన్న అంచనాలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని పెంచాయని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇదే సమయంలో కొన్ని కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఆశాజనకంగా ఉండడం కూడా మార్కెట్‌కు మద్దతుగా నిలిచింది.

### ఐటీ, ఆటో షేర్లలో జోరు

సెన్సెక్స్‌లో ఎటర్నల్ షేరు అత్యధికంగా 5.70 శాతం లాభపడింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు కూడా గణనీయంగా పెరిగాయి. మరోవైపు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పవర్ గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు స్వల్ప నష్టాలను చవిచూశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ఒక్క శాతానికి పైగా లాభపడ్డాయి. ఐటీ, రియాల్టీ, ఆటో, సేవలు, ఆస్పత్రుల రంగాల షేర్లలో కొనుగోళ్లు బలంగా కనిపించగా, టెలికాం రంగం మాత్రమే స్వల్పంగా బలహీనపడింది. బీఎస్ఈలో మొత్తం 2,776 షేర్లు లాభపడగా, 1,580 షేర్లు నష్టపోయాయి. 202 షేర్లలో ఎలాంటి మార్పు నమోదు కాలేదు.

# ఇండిగో సీఎఫ్ఓగా కిరణ్ తాడిమర్రి

- ఎండీ సలహాదారుగా ప్రస్తుత సీఎఫ్ఓ గౌరవ్ నేగీ

**న్యూఢిల్లీ:** దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థల్లో ఒకటైన ఇండిగో తన ఆర్థిక విభాగంలో కీలక మార్పులు చేపట్టింది. సంస్థ డిప్యూటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (డిప్యూటీ సీఎఫ్ఓ)గా ఉన్న కిరణ్ తాడిమర్రిని కొత్త చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ)గా నియమించినట్లు సోమవా రం ప్రకటించింది. ఈ మేరకు సంబంధిత నియంత్రణ సంస్థలకు సమర్పించిన దాఖలాలో వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం సీఎఫ్ఓగా విధులు నిర్వహిస్తున్న గౌరవ్ నేగీని మేనేజింగ్ డైరెక్టర్‌కు సలహాదారుగా (అడ్వైజర్ టు ది మేనేజింగ్ డైరెక్టర్) నియమించింది. ఇక కిరణ్ తాడిమర్రి ఈ నెల 28 నుంచి సీఎఫ్ఓగా బాధ్య తలు స్వీకరించనున్నారు. చార్టర్డ్ అకౌంటెంట్ అయిన కిరణ్ తాడిమర్రికి ఆర్థిక నిర్వహణ, కార్పొరేట్ ఫైనాన్స్ రంగాల్లో 24 ఏళ్లకు పైగా విశాల అనుభవం ఉంది. గతంలో ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్, ఉడాన్, జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ తదితర ప్రముఖ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆర్థిక వ్యూహాల రూపకల్పన, సంస్థాగత నిర్వహణలో ఆయనకు ఉన్న అనుభవం ఇండిగో భవిష్యత్ వృద్ధికి దోహదపడుతుందని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి.

# సక్సెస్ టాక్‌లో చెన్నై లవ్ స్టోరీ



టాలీవుడ్‌లో తాజాగా విడుదలైన ప్రేమకథా చిత్రాల్లో 'చెన్నై లవ్ స్టోరీ' ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, నటి శ్రీ గౌరీ ప్రియా జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు రవి నంబూరి దర్శకత్వం వహించారు. జాతీయ అవార్డు గ్రహీత సాయి రాజేష్ అందించిన కథతో తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు ముందే మంచి అంచనాలు ఏర్పరుచుకోగా, ప్రీమియర్ షోల నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను అందుకుంది. ముఖ్యంగా కిరణ్ అబ్బవరం నటన, శ్రీ గౌరీ ప్రియా సహజమైన అభినయం, భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని సినీ అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫావ్ బుక్‌మైషోలో విడుదలైన మొదటి రోజే 1.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం విశేషంగా మారింది. విడుదల రోజునే ఇంత భారీ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం సినిమా క్రేజ్‌ను ప్రతిబింబిస్తోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, నేపథ్య సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భావోద్వేగ సన్నివేశాలను మరింత బలంగా నిలబెట్టడంలో ఆయన సంగీతం కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. తొలి రోజు స్పందనను బట్టి చూస్తే, 'చెన్నై లవ్ స్టోరీ' కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'చెన్నై లవ్ స్టోరీ' చిత్ర బృందం నిర్వహించిన సక్సెస్ మీట్ లో సిబ్బంది మాటలు హైలైట్‌గా నిలిచాయి. హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ, నిర్మాతలు ధీరజ్ మొగిల్నేని, ఎస్ఎన్ తమ అనుభవాలను పంచుకుంటూ సినిమాపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ.. తన జీవితంలో ఇది ఎంతో ప్రత్యేకమైన విజయమని చెప్పారు. సినిమా విడుదలైనప్పటి నుంచి తన ఫోన్ నిరంతరం మోగుతూనే ఉందని, చాలామంది మీ అమ్మ ఉండి ఉంటే చాలా సంతోషించేదని చెబుతున్నారని వెల్లడించారు. అయితే తన అమ్మ ఎక్కడ ఉన్నా తన విజయాన్ని చూస్తూనే ఉంటుందని తాను నమ్ముతున్నానని ఆమె ఎమోషన్ అయ్యారు. ఒక తెలుగు అమ్మాయిగా కంటెంట్ ఉన్న పాత్రలో నటించే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు.నిర్మాత ధీరజ్ మొగిల్నేని మాట్లాడుతూ.. సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రాణం పోశాయని చెప్పారు. అనంత శ్రీరావ్ రాసిన సాహిత్యం డా చిత్రానికి మరో బలమైందన్నా రు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల మహిళలు సినిమాను విశేషంగా ఆదరిస్తున్నారని వెల్లడించారు. గౌరీ ప్రియ పాత్ర కోసం ప్రాణం పెట్టి నటించిందని, అందు ఇప్పుడు ఆమెకు అంతటి ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు. హీరో కిరణ్ అబ్బవరాన్ని నిజమైన నిర్మాతల హీరోగా అభివర్ణిస్తూ, షూటింగ్ విషయంలో ఎప్పుడూ సహకరించారని వెల్లడించారు.

# కిల్ బిల్ తరహా చిత్రాలు రావాలి



ప్రముఖ హీరోయిన్ మాళవిక మోహనన్ భారతీయ సినీ పరిశ్రమలో మహిళా దర్శకులు, రచయితల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రముఖ 'వెరైటీ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, పరిశ్రమలో మహిళా మేకర్స్ తక్కువగా ఉండటమే ప్రధాన స్రవంతి సినిమాల్లో మహిళా పాత్రలు పరిమితంగా, ఒకే తరహాలో కనిపించడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. 'ఫీమేల్ గేజ్' నుంచి వచ్చే కథలు ఇండియన్ సినిమాకు ఎంతో అవసరమని, ఎక్కువ మంది మహిళా దర్శకులు వస్తే మహిళా పాత్రలను మరింత బలంగా, వైవిధ్యంగా ఆవిష్కరించే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అలాంటి పరిస్థితుల్లోనే భారతీయ వెర్షన్‌లో 'కిల్ బిల్' తరహా శక్తివంతమైన యాక్షన్ చిత్రాలు తెరకెక్కే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సందర్భంగా అమీర్ ఖాన్ నిర్మాణంలో రూపొందిన 'లాపతా లేడీస్' చిత్రాన్ని మాళవిక ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆ సినిమాలో మహిళా పాత్రలను మలిచిన తీరు తనను ఎంతో ఆకట్టుకుందని చెప్పారు. ఇకపై కేవలం గ్లామర్‌కు మాత్రమే పరిమితమైన పాత్రలు కాకుండా, నటనకు ప్రాధాన్యం ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంపిక చేసుకోవాలని భావిస్తున్నట్లు 'ది రాజా సాబ్' నటి వెల్లడించారు.

## సౌండ్ ఇంజినీర్‌గా వస్తోన్న నారా రోహిత్

కథానాయకుడు నారా రోహిత్ జోరుమీదున్నారు. ఒకప్పుడు వైవిధ్యమైన కథలు, పాత్రలు ఎంచుకుని అలరించేవారు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఏదో కొత్తదనం ఉందనే భావన ప్రేక్షకులకు కలిగేది. అయితే, కొంతకాలం విరామం తీసుకున్న నారా రోహిత్ గతేడాది 'భైరవం', 'సుందరకాండ' చిత్రాలతో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఇప్పుడు మరోసారి వరుస చిత్రాలతో అలరించడానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాల కబుర్లు పంచుకుంటున్నారు. రావ్ గన్నీ దర్శకత్వంలో రోహిత్ ఓ సినిమాలో నటిస్తున్నారు. దీనికి 'కపాలి' అనే టైటిల్, ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు. పురాణాంశాలతో నిండిన సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇక వెంకటేశ్–త్రివిక్రవ్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47'లోనూ నారా రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆయన పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ లుక్‌ను డా చిత్ర నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ శనివారం సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. దీంతో పాటు, చినిమిల్లి మణికుమార్ దర్శకత్వంలో ఓ వైవిధ్యమైన కథలో నారా రోహిత్ మెరవనున్నారు. ఈ సినిమాకు 'సౌండ్ ఇంజినీర్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. నయన్‌సారిక, నరేశ్, రోహిణి, అజయ్, వెన్నెల కిషోర్, సుదర్శన్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కొరియన్ ఫుడ్‌తో వరుణ్ తేజ్ ఫన్

వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కొరియన్ కనకరాజు' సినిమా ప్రచారంలో భాగంగా చిత్రబృందం ఓ సరదా ప్రమో వీడియోను విడుదల చేసింది. ఈ వీడియోలో వరుణ్ తేజ్, కథానాయిక రితికా నాయక్, నటుడు సత్య కలిసి ఓ కొరియన్ రెస్టారెంట్‌కు వెళ్లి అక్కడి వంటకాలను రుచి చూస్తారు. అయితే ఆ ఫుడ్ రుచి వారికి నచ్చకపోవడంతో ఫన్నీ రియాక్షన్స్ ఇస్తూ చివరకు అక్కడి నుంచి బయటకు వెళ్లిపోతారు. మొత్తం వీడియోను హాస్యభరితంగా రూపొందించారు. ప్రస్తుతం ఈ ప్రమో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయికగా నటించగా, 'కొరియన్ కనకరాజు' సినిమా ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మర్డర్ మిస్టరీ ఛేదనలో సుమంత్



సుమంత్ ప్రధాన పాత్రలో నటించిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'న్యూటన్స్ థర్డ్ లా' ట్రైలర్ విడుదలై సినిమాపై ఆసక్తిని పెంచింది. హరీష్ కొహిర్కర్ దర్శకత్వంలో ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ నిర్మించిన ఈ చిత్రం జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. హత్య కేసును ఛేదించే పోలీస్ అధికారి వాసుదేవ్ ఎదుర్కొనే సవాళ్లు, అనూహ్య మలుపులతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది. క్రైమ్ మిస్టరీతో పాటు కుటుంబ భావోద్వేగాలు, వెన్నుపోటు, దాగి ఉన్న రహస్యాలను కథలో మేళవించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. సుమంత్ పోలీస్ అధికారిగా తనదైన శైలిలో మెప్పించగా, జగపతిబాబు గంభీరమైన నటన సినిమాపై అంచనాలు పెంచుతోంది. అసలు కథను చివరి వరకు గోప్యంగా ఉంచడంలో దర్శకుడు సక్సెస్ కాగా, వేదవ్యాస్ గొట్టిపాటి సినిమాటోగ్రఫీ, సింజిత్ యెర్రమిల్లి నేపథ్య సంగీతం విడుదలకు ముందే ఈ చిత్రం ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని సృష్టిస్తోంది.

## 'నమస్తే' పాటతో ఆకట్టుకున్న అనిరుధ్



లోకేష్ కనగరాజ్ హీరోగా నటిస్తున్న 'డీసీ' చిత్రం నుంచి విడుదలైన 'నమస్తే' పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన ఈ గీతం సంగీత ప్రియులతో పాటు ఎన్టీఆర్ అభిమానులను కూడా విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆధ్యాత్మిక భావాలను ఆధునిక బీట్స్‌తో సమన్వయం చేస్తూ అనిరుధ్ అందించిన సంగీతం ప్రశంసలు అందుకుంటోంది. ఇప్పటివరకు ఎన్టీఆర్–త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న పౌరాణిక చిత్రం 'గాడ్ ఆఫ్ వార్'కు అనిరుధ్ సంగీతం ఎంతవరకు సరిపోతుందనే సందేహాలు అభిమానుల్లో వ్యక్తమయ్యాయి. అయితే 'నమస్తే' పాటతో సంప్రదాయ సంగీతాన్ని ఆధునిక శైలిలో మేళవించే తన ప్రతిభను మరోసారి నిరూపించిన అనిరుధ్‌పై ఇప్పుడు పూర్తి నమ్మకం వ్యక్తమవుతోంది. దీంతో 'గాడ్ ఆఫ్ వార్'కు కూడా ఆయన అద్భుతమైన సంగీతాన్ని అందిస్తారనే ఆశాభావాన్ని ఎన్టీఆర్ అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

# అర్థవంతమైన పాత్రలుంటేనే చేస్తా



తెలుగు, తమిళ భాషల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక నిధి అగర్వాల్ అవకాశాల కోసం ఎప్పుడూ తొందరపడనని స్పష్టం చేశారు. కెరీర్‌లో సంఖ్య కంటే నాణ్యతకే ప్రాధాన్యం ఇస్తానని, ప్రేక్షకులు గుర్తుంచుకునే పాత్రలే చేయాలని కోరుకుంటానని తెలిపారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, భవిష్యత్ ప్రాజెక్టులు, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ''ఈశ్వరన్, భూమి, కళగ తలైవన్ చిత్రాల తర్వాత తమిళంలో కొత్త సినిమా చేయలేదు. అయితే అందుకు ప్రత్యేక కారణం ఏమీ లేదు. నాకు నచ్చిన కథ, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర దొరికితే వెంటనే అంగీకరిస్తాను. మంచి దర్శకులతో, అర్థవంతమైన కథల్లో నటించాలనేది నా కోరిక. ''నా జీవితంలో దేనికీ నేను తొందరపడను. సినిమాల ఎంపికలోనూ అదే విధానాన్ని పాటిస్తాను. పెళ్లి విషయంలో కూడా అంతే. సమయం వచ్చినప్పుడు అది జరుగుతుంది. ప్రస్తుతం నా దృష్టంతా కెరీర్‌పైనే ఉంది'' అని అన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడం తన అదృష్టంగా భావిస్తున్నానని నిధి తెలిపారు. ''ఇలాంటి స్టార్ హీరోలతో పనిచేయడం ద్వారా ఎంతో నేర్చుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు, హిందీ సినిమాలతో బిజీగా ఉండటంతో తమిళ సినిమాలను మిస్ అవుతున్నా. అయినప్పటికీ మంచి అవకాశం వస్తే తప్పకుండా తమిళంలో కూడా మళ్లీ నటిస్తాను'' అని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని, అయితే ఇంకా ఏదీ ఖరారు కాలేదని నిధి వెల్లడించారు. కథలు వింటున్నానని, తనకు పూర్తిగా నమ్మకం కలిగిన ప్రాజెక్టులకే గ్రీన్ సిగ్నల్ ఇస్తానని చెప్పారు. ఇక నిధి అగర్వాల్ ప్రస్తుతం 'మిరాయ్' పార్ట్–2తో పాటు హిందీ సైకాలజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్'లో నటిస్తున్నారు. ఈ రెండు చిత్రాలపై కూడా ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తెలుగు, హిందీతో పాటు తమిళంలోనూ మరోసారి బలమైన రీఎంట్రీ ఇవ్వాలని నిధి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ'



నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ హంగులతో రూపుదిద్దుకుంటున్న సినిమా 'రామాయణ'. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. శుక్రవారం విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ చివరి నిమిషంలో వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని భావించి ట్రైలర్‌ని వాయిదా వేస్తున్నాం. హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ' ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని పేర్కొంటూ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు నిర్మాత నమిత్ మల్హోత్రా. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అమెరికాలో జరుగుతోన్న శాన్ డియాగో కామిక్–కాన్ 2026 వేడుకల్లో చిత్రబృందం పాల్గొంది. ఈ సందర్భంగా వేడుకలో రణ్‌బీర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో అవకాశం వచ్చినప్పుడు నాలో చాలా భయం, సందేహం ఉండేవి. 'నేను ఇది చేయగలనా, నాకు అంత సామర్థ్యం ఉందా?' అనిపించేది. కానీ ఆ సందేహం చాలా త్వరగానే కృతజ్ఞతా భావంగా మారింది. ఇదొక వరం. జీవితంలో ఒక్కసారి మాత్రమే లభించే అవకాశం. తరతరాలుగా శ్రీరాముడు ఎంతో మందికి ఆత్మ రక్షకుడిగా ఉన్నారు. ధైర్యం, కరుణ, క్షమ, ధర్మం లాంటి వాటికి ఆయన ప్రతీకగా నిలుస్తారు. అలాంటి లక్షణాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం చాలా గొప్ప విషయం. దీనికి చాలా విశ్వాసం, నమ్మకం, నిజాయతీ అవసర మని ప్రారంభం లోనే అర్థం చేసుకు న్నా.ఈ కథను ధ్యమైనంత వాస్తవికం గా చెప్పాలన్నదే మా నటీనటులు, సిబ్బం దిల ఉన్నతమైన ఉద్దేశం అన్నారు. యశ్ మాట్లాడుతూ.. 'ఈ ప్రపంచంలో ఎవరూ వచ్చి 'నేను శ్రీరాముడి పాత్ర పోషించగలన'ని చెప్పలేరు. ఈ పాత్ర పోషించడం అంత సులభం కాదు. రణ్‌బీర్ గొప్పగా నటించారు. సినిమా చూసినప్పుడు అతని నిబద్ధత కనిపిస్తుంద'ని అన్నారు. రెండు భాగాలుగా విడుదల అవనున్న ఈ సినిమా మొదటి భాగం దీపావళికి థియేటర్లలోకి రానుంది.



Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277